RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:85 FRIDAY ,SEPTEMBER 04,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :85 శుక్రవారం, సెప్టెంబర్ 04, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## హైదరాబాదీలకు గుడ్‌న్యూస్.. ప్రారంభమైన మరో ఫ్లైఓవర్..

# ఇక ట్రాఫిక్ కష్టాలు తీరినట్టే..!

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** హైదరాబాద్ వాసులకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది తెలంగాణ సర్కార్. ఓల్డ్ సిటీ ప్రాంతంలోని ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చెప్పేందుకు రూ.625 కోట్లో 3.25 కి.మీ మేర నిర్మించిన భారీ స్టీల్ బ్రిడ్జిని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా ఈ భారీ ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గనుంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా తెలంగాణ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. ఇటీవలే మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ ఫ్లైఓవర్లను ప్రయాణికులు అందుబాటులోకి తీసుకొచ్చిన సర్కార్ తాజాగా మరో భారీ ఫ్లైఓవర్‌ను ఓపెన్ చేసింది. మిగతా2లో

# కొండా సురేఖ బర్తరఫ్





## మీసం మెలేసిన కొండా మురళీ.!

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించే అంశం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఆమె భర్త కొండా మురళీ బాల్కనీ నుంచి మీసం మెలేస్తూ అభిమానులకు అభివాదం చేయడం వైరల్‌గా మారింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో విబేధాలు ప్రస్తుతం టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారాయి. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తూ ప్రభుత్వం ఇప్పటికే లేఖ రెడీ చేసి గవర్నర్‌కు పంపినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇంకా అధికారిక సమాచారం రాకముందే కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ మిగతా2లో

## దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు



- ఎంఐఎం దేశ వ్యతిరేకమనేది దుష్ప్రచారమన్న రేవంత్
- ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై అసద్, అక్బర్‌తో చర్చించానని వెల్లడి
- అసద్ సూచించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని ఆదేశం
- పాతబస్తీ పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ
- హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించడమే లక్ష్యమని వెల్లడి

## నిత్యావసర ధరలకు కళ్లెం..

## ఉల్లి కిలో రూ.35కే, పామాయిల్‌పై రూ.10 తక్కువ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నిత్యావసరాల్లో కీలకమైన ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కేంద్ర సంస్థలతో సమన్వయం చేసుకుని నాణ్యమైన ఉల్లిపాయలను తక్కువ ధరకే అందించనున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా కిలో ఉల్లిని రూ.35కే విక్రయించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు గల్ఫ్ యుద్ధం, ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా మిగతా2లో



## మోదీని అడిగే దమ్ముందా?

- మోదీని కలిసి తెలంగాణ హక్కులు అడగాలని సూచన
- కేంద్ర నిధులు, ప్రాజెక్టులపై ప్రశ్నించాలని డిమాండ్
- తెలంగాణకు నిధుల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపణ
- మెట్రో, నవోదయ, కేంద్రీయ పాఠశాలల అంశాలు ప్రస్తావన

2

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి కాంగ్రెస్ అధిష్ఠానం తొలగించింది

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**




వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై వ్యాఖ్యల నేపథ్యంలో... AICC చర్యలు తీసుకుంది. చిన్నారెడ్డి స్థానంలో మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా గద్వాల విజయలక్ష్మిని నియమించింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి... గత నెలలో చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. వాటిని ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి... పీసీసీ, ఢిల్లీలోని అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. దీంతో వనపర్తిలో ఇన్నాళ్లు నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపోరు ఒక్కసారిగా రచ్చకెక్కింది. ఇరువర్గాలు వేర్వేరుగా గాంధీభవన్ ఎదుట మిగతా2లో

## భారత్‌లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై

# మరో బిగ్ అప్డేట్..

**ఆర్బీఐ నుంచి అనౌన్స్‌మెంట్ వచ్చేసింది**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా(RBI) త్వరలో ప్లాస్టిక్ నోట్లను తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ మేరకు టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానించగా.. ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయి. అంతర్జాతీయ కంపెనీలు ముందుకు రాగా.. టెండర్లలో కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. వచ్చే ఏడాదిలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను మిగతా2లో



## లా విద్యార్థులపై చర్యలు తీసుకోవడానికి

## BCIకి అధికారం లేదు..

హైదరాబాద్, సెప్టెంబర్ 3: లా చదువుతున్న విద్యార్థులపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జోక్యానికి సుప్రీంకోర్టు బ్రేక్ వేసింది. లా విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి లేదని సుప్రీంకో ర్టు స్పష్టం చేసింది. 2లో

## తెలంగాణ రైతాంగానికి

# నీళ్లు ఇవ్వరా?



**కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూటి ప్రశ్న**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు 2

## రష్యా-ఉక్రెయిన్ యుద్ధం..

## కీవ్‌లో భారత్ కీలక ప్రకటన



- యుద్ధం ముగింపుకు భారత్ సహాయం చేస్తుందని జైశంకర్ ప్రకటన
- అంతులేని యుద్ధానికి ముగింపు రావాలని మోదీ పిలుపు
- యుద్ధ పరిష్కారం చర్చల ద్వారానే సాధ్యమన్న భారత్ వైఖరి
- కీవ్‌లో ఉక్రెయిన్ విదేశాంగ మంత్రితో జైశంకర్ భేటీ
- ఉక్రెయిన్‌కు భారత్ 19 విడతల్లో 160 టన్నుల సాయం

2

# మోదీని అడిగే దమ్ముందా?

తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని పొన్నం ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడే దమ్ము చూపించాలని సూచించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టు లు మంజూరవుతున్న తీరును తెలంగాణ విషయంలో ఎందుకు అమలు చేయడం లేదో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే రాజకీయ ఉనికి కాపాడుకోవచ్చని భావించడం సరికాదన్నారు. ప్రతి పక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించి రాష్ట్ర హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. గతం లో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని పొన్నం నిలదీ శారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ పాత బకాయిలను కూడా పరిష్కరి ంచే దిశగా ముందుకు వెళ్తోందన్నారు. తెలంగాణకు సంబంధించిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి ఆరోపించా రు. రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్, నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్ తదితర ప్రాజె క్టులకు వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు.

## లా విద్యార్థులపై చర్యలు తీసుకోవడానికి BCIకి అధికారం లేదు..

అంతకుముందు విద్యార్థి దశలో లా కాలేజీలు, యూనివర్సిటీలకే తమ విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ఉంటుందని తేల్చిచెప్పింది. 1961 అడ్వకేట్స్ యాక్ట్ ప్రకారం లా విద్యార్థులపై చర్యలు తీసుకునే అధికారం BCIకి గానీ, రాష్ట్ర బార్ కౌన్సిళ్లకు గానీ లేదని త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. CJIపై ప్రచారం నిర్వహించారన్న ఆరోపణల నేపథ్యంలో NALSAR 2026 బ్యాచ్ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేయాలని BCI చైర్మన్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ NALSAR పూర్వ విద్యార్థులు మిహిరా సూద్, అభిషేక్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జజీ× సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల భావప్రకటన స్వేచ్ఛను హరించేలా ఏకపక్షంగా ఆదేశాలు జారీ చేయడం సరికాదని పేర్కొంది. విద్యార్థులపై చర్యలు తీసుకోవాల్సి వస్తే వారు చదువుతున్న విద్యాసంస్థలే తమ నిబంధనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. తాజా తీర్పు లా విద్యార్థుల హక్కులు, విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తి, భావప్రకటన స్వేచ్ఛ విషయంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇవ్వరా?

మిర్యాలగూడ: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయి లో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయా ంలో ఫోన్ చేస్తే ఆటోలో యూరియా వచ్చేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం యూరియా కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. నల్లగొండ జిల్లాకు దరిద్రాన్ని తెచ్చుకుని నెత్తిన పెట్టుకున్నామని.. రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ రాక్షస పులిని తెచ్చుకు న్నామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిర్యాల గూడలో కేటీఆర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై తీవ్ర విమర్శలు గుప్పించా రు. నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు శనిలా దాపురించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ రైతుల కళ్లల్లో నీళ్లు తెప్పించిన 'నీళ్ల మంత్రి' ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాద ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలనూ కేటీఆర్ ప్రస్తావించారు. సొరంగంలో 'వాటర్‌లో నీళ్లు కలిశాయి' అంటూ మంత్రి మాట్లాడారని.. అసలు ఆయన 'క్వార్టర్‌లో నీళ్లు కలిశాయో ఏమో' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హుజూర్‌నగర్‌లో నీళ్ల కోసం రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే వారిని గెదుము తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర నాయుడు అంటే సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, అందుకే తెలంగాణ నీళ్లు కిందికి పోతున్నా మాట్లాడటం లేదని ఆరోపిం చారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి లోపు రైతులకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిలోగా నీళ్లు ఇవ్వకపోతే కోదాడ నుంచి హాలియా వరకు వేలాది మంది రైతులతో పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. ఈనెల 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు నీళ్లు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశభక్తిలో మోదీ, అమిత్ షాలకు అసద్ తక్కువేమీ కాదు

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశభక్తి విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అసదుద్దీన్ ఒవైసీ ఏమీ తక్కువ కాదన్నారు. అసద్, ఎంఐఎం దేశానికి వ్యతిరేకమంటూ జరుగుతున్న ప్రచారం దుష్ప్రచారం మాత్రమేనని చెప్పారు. సైదాబాద్ స్టీల్ బ్రిడ్జిని సీఎం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. అసదుద్దీన్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. ఓల్డ్‌సిటీ అభివృద్ధిపై తాను అసదుద్దీన్, అక్బరుద్దీన్‌తో చర్చించినట్లు తెలిపారు.

**గత ప్రభుత్వంపై విమర్శలు**

సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి గత ప్రభుత్వం కొబ్బరికాయ కొట్టిందే తప్ప ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతే పనులు ముందుకు సాగాయని చెప్పారు. ఇన్నేళ్లలో ఎంతమంది ముఖ్యమంత్రులు ఓల్డ్‌సిటీకి వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. పాతబస్తీ గల్లీల్లోకి తాను తప్ప మరెవరూ రాలేదన్నారు.

**అసద్ చెప్పిన పనులకు వెంటనే అనుమతులు**

ఓల్డ్‌సిటీ అభివృద్ధి కోసం అసదుద్దీన్ ఏది సూచించినా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశిస్తున్నట్లు రేవంత్ చెప్పారు. పాతబస్తీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. పెద్దలు ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు.

**హిందూ, ముస్లింలు కలిసి ఉండాలి**

ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చింది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షించారు.

## హైదరాబాదీలకు గుడ్‌న్యూస్.. ప్రారంభమైన మరో ఫ్లైఓవర్.. ఇక ట్రాఫిక్ కష్టాలు తీరినట్టే..!

తాజాగా ఈ భారీ ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారం భించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ భారీగా తగ్గనుంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా తెలంగాణ సర్కార్ వేగంగా అడుగు లు వేస్తోంది. ఇటీవలే మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ ఫ్లైఓవర్లను ప్రయాణికులు అందుబాటులోకి తీసుకొచ్చిన సర్కార్ తాజాగా మరో భారీ ఫ్లైఓవర్‌ను ఓపెన్ చేసింది. రూ.625 కోట్లతో 3.25 కి.మీ. మేర సైదాబాద్ వద్ద స్టీల్ ఫ్లైఓవర్ సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ ఫ్లైఓవర్ హైదరాబాద్‌లోనే మూడో అతి పెద్ద ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఈ ఫ్లైఓవర్ అందుబా టులోకి రావడంతో మలక్‌పేట, సంతోష్ నగర్, సైదాబాద్, కంచన్‌బాగ్, చంచల్‌గూడ పరిసరాల్లో ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తగ్గనున్నాయి. అలాగే ప్రయాణ సమయం కూడా చాలా వరకు ఆదా అవుతుంది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైద రాబాద్ వాసుల ట్రాఫిక్ కష్టాలు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే నగరంలో ఫ్లైఓవర్ల నిర్మాణం వేగంగా చేపట్టినట్టు తెలిపారు. సైదాబాద్ బ్రిడ్జికి గత ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని.. ఒవైసీ చెప్పడంతో బ్రిడ్జి పనులు వేగంగా పూర్తిచేశామని చెప్పారు. సీఎం కాగానే అసద్‌తో కలిసి పాతబస్తీలో తిరిగానని.. 70 ఏళ్లలో ఒక్క సీఎం అయినా పాతబస్తీ వచ్చారా అని ప్రశ్నించారు. అసద్, MIM దేశానికి వ్యతిరేకమని కొందరి దుష్ప్రచారం చేస్న్?న్నారని.. దేశభక్తి విషయంలో అసద్, అక్బర్ ముందుంటారన్నారు. వచ్చే ఎన్నికల నాటికి పాతబస్తీకి మెట్రో వస్తుందని.. పాతబస్తీకి మెట్రోలో వచ్చి ఓట్లడుగుతామన్నారు. ఓల్డ్‌సిటీలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని.. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మించడమే లక్ష్యమన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణ చేయొచ్చు, యూపీలో గంగానదిని సుందరీకరణ చేయొచ్చు.. కానీ హైదరాబాద్‌లో మూసీనదిని మాత్ర ం బాగు చేయొద్దంటున్నారని మండిపడ్డారు అలాగే అసదుద్దీన్ మాట్లాడుతూ సైదాబాద్ ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్ పూర్తిచేశారని.. బీఆర్ఎస్ పనులు మొదలుపెట్టి నిధులు ఇవ్వలేదన్నారు. వచ్చే ఎన్నికల లోపు ఓల్డ్ సిటీ మెట్రో పూర్తి చేయాలని.. ఓల్డ్ సిటీలో 95 శాతం భూసేకరణ పూర్తయిందని అన్నారు. జియాగూడలో స్లాటర్ హౌస్ నిర్మిం చాలని.. పాతబస్తీలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మించాలి ఓవైసీ కోరారు.

## ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆ పదవి నుంచి కాంగ్రెస్ అధిష్ఠానం తొలగించింది

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి... గత నెలలో చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. వాటిని ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి... పీసీసీ, దిల్లీలోని అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు వేర్వేరుగా గాంధీభవన్ ఎదుట నిరసనకు దిగాయి. ఎమ్మెల్యే మేఘారెడ్డి... చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోకుంటే తన కార్యాచరణ వెల్లడిస్తానని ప్రకటించారు. చిన్నారెడ్డి సైతం పీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసుకు వివరణ ఇస్తూ లేఖ రాశారు. పార్టీ కార్యకలాపాలు, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై... దిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తో చర్చించారు. ఈ పరిస్థితుల్లో చిన్నారెడ్డిపై అధిష్ఠానం చర్యలు తీసుకుంది. 2023 శాసనసభ ఎన్నికలలో వనపర్తి మీూా అభ్యర్థిగా చిన్నారెడ్డి పేరును మొదట ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ దానిని ఉపసంహరించుకుంది. అనంతరం 24 ఫిబ్రవరి 2024న... చిన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీ బుజ్జగించే చర్యల్లో భాగంగా.... రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమించింది.

# భారత్‌లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లపై మరో బిగ్ అప్డేట్..

వచ్చే ఏడాదిలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను చలామణిలోకి తీసకొచ్చే అవకాశముంది.భారత్‌లో త్వరలో కొత్త కరెన్సీ నోట్లు రానున్నాయి. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీ నోట్ల స్థానంలో త్వరలో ప్లాస్టిక్ కరెన్సీని తీసుకురానున్నారు. వచ్చే ఏడాదిలో పాలిమర్ నోట్లను చలామణిలోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ కరెన్సీ నోట్ల తయారీకి సంబంధించి పాలిమర్ షీట్ల కోసం గ్లోబల్ టెండర్లను ఆర్బీఐ ఆహ్వానించింది. అయితే టెండర్లలో కఠిన నిబంధనలు విధించింది.బిడ్డింగ్‌లో జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ఆర్బీఐ కొన్ని షరతులు విధించింది. టెండర్లలో పాకిస్తాన్, చైనాతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న విక్రేత, సరఫరాదారులను నిషేధించింది. ఈ మేరకు బిడ్డింగ్ కంపెనీలతో పలు ఒప్పందాలపై ఆర్బీఐ సంతకాలు చేయించుకుంది. యూకే, ఆస్ట్రేలియా, వియత్నాంకు చెందిన కంపెనీలు టెండర్లలో పాల్గొన్నాయి. నిబంధనల కారణంగా చైనా, పాకిస్తాన్‌కు చెందిన కంపెనీలు పాల్గొనలేదురిజర్వ్ బ్యాంక్‌కు చెందిన రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ లిమిటెడ్ గ్లోబల్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ పేరుతో టెండర్లను ఆహ్వానించింది. ఆగస్టు 18తో టెండర్ల ప్రక్రియ ముగియగా.. యూకే నోట్ల తయారీ సంస్థ డీలా రూతో పాటు మరో రెండు విదేశీ కంపెనీలతో ఆర్బీఐ డీల్ కుదుర్చుకుంది. అలాగే పాలిమర్ సబ్‌స్ట్రేట్‌లో జంతువుల కొవ్వు లేదా డీఎన్ఏ లేదని ధృవీకరించాల్సి ఉంటుంది. యూకేతో పాటు పలు దేశాల్లో జంతువుల కొవ్వు వాడుతుండటంతో వివాదాలు చెలరేగాయిఅత్యవసరంగా సరఫరా చేయాలని ఆర్బీఐ బిడ్డింగ్ విడుదల చేసింది. సుమారు 68 వేల రీముల పాలిమర్ షీట్లు అవసరం అవుతాయని ఆర్బీఐ అంచనా వేసింది. ప్రతీ రీమ్‌లో 500 పాలిమర్ ఫిల్మ్ సీట్లు ఉంటాయి. బిడ్లతో పాటు నమూనాలను కూడా కంపెనీలు సమర్పించాలి. వివిధ వాతావరణ పరిస్థితుల్లో నమూనాలను పరీక్షిస్తారు. అనంతరం అర్హత సాధించినవారికి తుది టెండర్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అనుమతి మంజూరు చేస్తారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధం..

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు భారత్ తన వంతు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. యుద్ధానికి ముగింపు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేసిన పిలుపును ఆయన ప్రస్తావించారు. గురువారం కీవ్‌లో ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సిబిహాతో సమావేశమైన సందర్భంగా జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. 2022లో మొదలైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఐదో ఏడాదిలోకి ప్రవేశించిందని జైశంకర్ అన్నారు. రోజూ యుద్ధం కొనసాగితే మరిన్ని ప్రాణాలు పోవడంతో పాటు భారీ విధ్వంసం జరుగుతుందని పేర్కొన్నారు. సమస్యకు పరిష్కారం యుద్ధభూమిలో దొరకదని భారత్ మొదటి నుంచి చెబుతోందన్నారు. యుద్ధంలో ఉన్న ఇరు దేశాలే పరిష్కార మార్గాన్ని కనుగొనాల్సి ఉన్నప్పటికీ, భారత్ ఏ విధంగానైనా సహాయం చేయగలిగితే అందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. తన కీవ్ పర్యటనకు ద్వైపాక్షిక సంబంధాలే ప్రధాన ఉద్దేశమైనప్పటికీ, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని జైశంకర్ చెప్పారు. రెండు రోజుల క్రితం కీవ్‌లో జరిగిన దాడిలో ఓ భారతీయుడు మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. యుద్ధ ప్రభావంతో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయని జైశంకర్ చెప్పారు. వివిధ దేశాల నౌకల్లో భారతీయ నావికులు పనిచేస్తున్నారని, వారిలో కొందరు కూడా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. నౌకాయానంపై యుద్ధ ప్రభావం గ్లోబల్ సౌత్ దేశాలపై పడుతోందని, ఇంధనం, ఎరువులు, ఆహార కొరతలకు ఇది కారణమవుతోందన్నారు. ఉక్రెయిన్‌కు భారత్ ఇప్పటివరకు 19 విడతల్లో 160 టన్నుల మానవతా సాయం అందించిందని జైశంకర్ తెలిపారు. ఇందులో జనరేటర్లు, మందులు, వైద్య పరికరాలు ఉన్నాయి. ఉక్రెయిన్‌లో చదువుతున్న భారతీయ విద్యార్థుల విషయంలో ఆ దేశ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీని కలవనున్న జైశంకర్.. ప్రధాని మోదీ తరఫున శుభాకాంక్షలు తెలియజేయనున్నారు. ద్వైపాక్షిక సహకారంపై తదుపరి చర్చల కోసం సిబిహాను భారత్‌కు రావాలని కూడా ఆయన ఆహ్వానించారు.

## కొండా సురేఖ బర్తరఫ్.. మీసం మెలేసిన కొండా మురళీ.!

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించే అంశం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో ఆమె భర్త కొండా మురళీ బాల్కనీ నుంచి మీసం మెలేస్తూ అభిమానులకు అభివాదం చేయడం వైరల్‌గా మారింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో విబేధాలు ప్రస్తుతం టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారాయి. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పిస్తూ ప్రభుత్వం ఇప్పటికే లేఖ రెడీ చేసి గవర్నర్‌కు పంపినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇంకా అధికారిక సమాచారం రాకముందే కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు, అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. తనను బర్తరఫ్ చేయడంలో వీరి కుట్ర ఉందంటూ ఆమో ఆరోపించారుసీఎం రేవంత్ బ్లాక్ మెయిల్ చేశారు.. కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలుతనకు చెప్పకుండా తనను మంత్రి పదవీ నుంచి తప్పించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కూతురి చేసిన ఆమె వ్యక్తిగత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని మరోసారి స్పష్టం చేశారు. అయినా పార్టీని చాలా మంది తిట్టారని, కానీ నన్ను మాత్రమే కావాలని టార్గెట్ చేశారంటూ కొండా సురేఖ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఆమె భర్త కొండా మురళీ రియాక్ట్ అయిన తీరు ప్రస్తుతం సంచలనంగా మారింది. తన భార్య మంత్రి పదవి పోయినా ఆయన తన ఇంటి బాల్కనీ నుంచి మీసం తిప్పుతూ అభిమానులకు అభివాదం చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే మంత్రి పదవి పోయినా తాను పార్టీకి రాజీనామా చేయనని కొండా సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోనే ఉంటూ ఎమ్మెల్యేగా కొనసాగుతూ ప్రజలకు సేవ చేస్తానని ఆమె తెలిపారు

## నిత్యావసర ధరలకు కళ్లెం.. ఉల్లి కిలో రూ.35కే, పామాయిల్‌పై రూ.10 తక్కువ..!

ప్రత్యేక కౌంటర్ల ద్వారా కిలో ఉల్లిని రూ.35కే విక్రయించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు గల్ఫ్ యుద్ధం, ఎల్‌నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ కొందరు దళారీలు, స్వార్థపరులు నిత్యావసర వస్తువుల ధరలను ఇష్టారాజ్యంగా పెంచుతున్నారన్న అభిప్రాయం ప్రభుత్వానికి వ్యక్తమైంది. ధరల పెరుగుదల వెనుక కారణాలను గుర్తించి, ప్రభుత్వ జోక్యంతో సామాన్యుడిపై భారం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి పర్యావ కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి నాయుడు లతో ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ నిత్యవసర ధరల నియంత్రణపై దృష్టి సారించింది.

**ఉల్లి ధరకు బ్రేక్.. కిలో రూ.35కే**

నిత్యావసరాల్లో కీలకమైన ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కేంద్ర సంస్థలతో సమన్వయం చేసుకుని నాణ్యమైన ఉల్లిపాయలను తక్కువ ధరకే అందించనున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా కిలో ఉల్లిని రూ.35కే విక్రయించేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.పామాయిల్‌పైనా ప్రభుత్వ జోక్యం.. వంట నూనెల ధరల నియంత్రణ పామాయిల్ ధరలను కూడా తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ప్రస్తుత మార్కెట్ ధర కంటే కనీసం రూ.10 తక్కువకు పామాయిల్ అందించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి రెండు రోజుల్లో చర్యలు తీసుకోనున్నారు.

**మార్కెట్ కంటే రూ.10--12 తక్కువ**

ఇప్పటికే ఏర్పాటు చేసిన రైస్ కౌంటర్ల ద్వారా మార్కెట్ ధర కంటే రూ.10 నుంచి రూ.12 తక్కువకే బియ్యం అందిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కౌంటర్ల సంఖ్యను పెంచి తక్కువ ధరకే బియ్యం అందించేలా చర్యలు కొనసాగనున్నాయి.

**కందిపప్పుపైనా కేంద్రంతో చర్చలు**

కందిపప్పు ధరల నియంత్రణపైనా కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని మంత్రుల బృందం నిర్ణయించింది. రానున్న రోజుల్లో ధరల పెరుగుదలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయం.

**రెండు మూడు రోజుల్లో సీఎం సమీక్ష**

నిత్యావసర ధరల నియంత్రణపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సమీక్షించనున్నారు. ధరల పెరుగుదలను అడ్డుకునేందుకు ప్రభుత్వ జోక్యాన్ని మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారనీ పౌరసరఫరస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ టీవీ9 కి తెలిపారు

# ఎద్దుఏడ్చిన ఎవుసం-రైతు ఏడ్చిన రాజ్యం





-కాంగ్రెస్ పాలన రైతుల కళ్లల్లో కన్నీళ్లు
-రూ.15 వేల రైతుబంధు ఏమైంది?
-రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
-కేసీఆర్ పాలన కోసం రైతుల ఎదురుచూపులు
-యాప్‌లో యూరియా- చేతికందని ఎరువు
-రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి
-మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 సెప్టెంబర్

ఎద్దుఏడ్చిన ఎవుసం-రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ, సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు దాదాపు వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద వంటవార్పు నిర్వహించారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. సదస్సుకు తరలివచ్చిన ప్రతి రైతుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు పోరాడి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడంతోపాటు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశామని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఎంతో చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతి కల్పించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేశారని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు.యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుబంధు కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ఒకవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు టికెట్ ధరలు పెంచారని, బస్సుల సంఖ్య తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని విమర్శించారు. రైతుల కష్టాలను చూసి కేసీఆర్ గుండె తల్లడిల్లుతోందన్నారు.కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యూరియా పంపిణీలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను వారు వివరించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి వసతుల కల్పన వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరఫున పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం





-ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-సిరిసిల్లలో 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -03, తెలంగాణ పత్రిక.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్లు నిర్మించుకొని వారి స్థానంలో నూతనంగా 710 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలి టీలు, ఆయా మండలాల లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంజూరు పత్రాలు అందజేశారు. ఆయా మండలాల వారికి స్టాళ్లు ఏర్పాటు చేసి.. అధికారులు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. స్టాళ్లలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో కూలీలకు ఉపాధి, వివిధ వృత్తుల వారికి పని, దుకాణదారులకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతు న్నాయని వెల్లడించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగ ంగా కొనసాగుతున్నాయని తెలిపారు. 200 యూ నిట్ల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యు త్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం విజయవ ంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. పథకాల అమలులో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా ఉందని తెలిపారు. తమిళనాడులో ఉచిత విద్యుత్, కేరళలో ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నారని వివరించారు. రైతులకు రూ.రెండు లక్షల వరకు రుణ మాఫీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతన పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. జిల్లాలోని ధార్మిక, కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు.

సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల..జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ... సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ప్రభు త్వం నిర్ణయించిన విస్తీర్ణంలో ఇల్లుకు త్వరితగతిన ముగ్గు పోసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ లను తప్పనిసరిగా సందర్శించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రెండో విడత కింద ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్లు చొప్పున మం జూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి నాలుగు దశల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.. గృహ ప్రవేశాలు చేసి.. ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల లేబర్ ఖర్చు రూ.8 బకాయి

-చెల్లించాలని ఎమ్మార్వో కు వినతి



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక

ఐ కె పి ద్వారా సేకరించిన వరి ధాన్యానికి సంబంధించి గోదాముల వద్ద లేబర్ కొరతతో రైతులే సొంత డబ్బులతో భరించిన బస్తాకు రూ.8 లేబర్ ఖర్చును వెంటనే చెల్లించాలని కోరుతూ ఇల్లంతకుంట మండల రైతులు ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ సేకరణ కేంద్రాల వద్ద విక్రయించిన సమయంలో గోదాముల వద్ద లేబర్ లేకపోవడంతో బయట లేబర్‌ను పెట్టుకొని ధాన్యం బస్తాలను దించామని తెలిపారు. అప్పుడు అధికారులు బస్తాకు రూ.8 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ నెలలు గడుస్తున్నా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో ఇప్పటికే అప్పుల పాలైన రైతులపై అదనపు భారం పడిందని, బస్తాకు రూ.8 చిన్న మొత్తంగా కనిపించినా వందల బస్తాలకు పెద్ద మొత్తమే అవుతుందన్నారు. వెంటనే విచారించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు బత్తిని స్వామి గౌడ్, చిమ్మనగొట్టు శ్రీనివాస్, మేకల మల్లేశం, మధు, కనకయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అక్షర పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ముధోల్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలు వేసుకొని పలువురిని చూడముచ్చటగా ఆకట్టుకున్నాయి. దీంతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ జారికోట్ సుభాష్ ప్రారంభించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉట్టి కార్యక్రమంలో పాల్గొని కృష్ణం వందే జగద్గురు అంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలపై నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



తానూర్: 03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

వర్షాకాలంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని సాధ్యామైనంత వరకు వర్షాకాలంలో తడవకుండా ఉండాలని ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. లలిత అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆరోగ్య పరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. వర్షాకాలంలో జలుబు జ్వరం దగ్గు ఫ్లూ న్యుమోనియా మలేరియా డెంగ్యూ వైరల్ జ్వరాం వాంతులు విరేచనాలు తదితర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కలుషిత ఆహారం నీరు తాగ వద్దన్నారు. పాఠశాలలో ఆహారపదార్థాలు పై కచ్చితంగా మూతలు పెట్టుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు.అలాగే యోగ ఇన్స్ట్రక్టర్ పోతన్న విద్యార్థులకు యోగ సెక్షన్ నిర్వహించారు. పలు సూచనలు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కర్రెగుట్టలో ఐ ఈ డి పేలుడు ఆదివాసి మృతి

**-మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం**



వెంకటాపురం.( నూగురు) సెప్టెంబర్. 03. తెలంగాణ పత్రిక



ములుగు జిల్లా వెంకటాపురం మండలం కర్రె గుట్టల సమీపంలో నిన్న జరిగిన విషాదకర ఐ ఈ డి పేలుడు ఘటనలో మృతి చెంది న మడకం నాగేశ్వరరావు కుటుంబాన్ని భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంక ట్రావు పరామర్శించారు. వెదురు బొంగుల కోసం అడవికి వెళ్ళిన సమయంలో ఐ ఈ డి పేలడంతో మడకం నాగేశ్వరరావు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట్రావు వెంకటాపురం మండలానికి చేరుకొని మడకం నాగేశ్వరరావు మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు. పేలుడు జరిగిన సంఘటనను వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు ఎమ్మెల్యే కి క్లుప్తంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి హైస్కూల్ లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఇల్లంతకుంట సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి హైస్కూల్ లో ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. చిన్నారి కృష్ణులు, గోపికల వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టేందుకు విద్యార్థులు పోటీ పడుతుంటే ఆటపాటలతో పాఠశాల మార్మోగింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ..ఇలాంటి పండుగలను జరపడం వల్ల విద్యార్థుల్లో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని, తద్వారా వారిలో ఐక్యత, క్రమశిక్షణ, సమిష్టి తత్వం అలవడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, స్వర్ణ, స్వప్న, శ్రీలత, రవళి, రేణుక, ప్రతిభ, అనిత, కరుణ, ఇన్సిరా, హారిక, బాబు శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో పోషక ఆహార వారోత్సవాలు

**-అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3.



కోటగిరి మండల కేంద్రంలోని బి.సి కాలని అంగన్వాడి కేంద్రంలో మీర్జాపూర్ అంగన్వాడి కార్యకర్త డి. విజయలక్ష్మి, బి.సి కాలని అంగన్వాడి కార్యకర్త ఆలపాటి విజయ లక్ష్మి ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సంధ్యారాణి ముఖ్య అతిధిగా పాల్గొని కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త ఆలపాటి విజయ లక్ష్మి మాట్లాడుతూ.... తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగి ఉన్న ఆహారం పైన వివరించారు. తదునంతరం ప్రతి అంగన్వాడీ కేంద్రం గల పెరటి తోటలో ఆకు కూరలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త లు డి. విజయలక్ష్మి, ఏ.విజయ లక్ష్మి,వార్డు సభ్యులు సంధ్యా రాణి,ఆశ వర్కర్ గంగమణి,గర్భిణీలు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు జపాన్ లో డ్రైవర్ ఉద్యోగ అవకాశాలు

**-అర్హులైన యువత ఐడీటీఆర్ లో దరఖాస్తు చేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-డీటీఓ, ఐడీటీఆర్ ప్రిన్సిపాల్, జపాన్ సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ భేటీ**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -03, తెలంగాణ పత్రిక.



జపాన్ లో అర్హులైన యువతకు డ్రైవర్ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జపాన్ సంస్థ ప్రతినిధులు, జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రైనింగ్ రీసెర్చ్ సంస్థ ప్రిన్సిపాల్ దురై మురుగన్ తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకు ముందు జపాన్ సంస్థ ప్రతినిధులు తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రైనింగ్ రీసెర్చ్ సంస్థలో పర్యటించి.. అక్కడ శిక్షణ, ఇతర అంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి.. ఇంగ్లిష్ భాషలో పట్టు ఉన్న 25 ఏండ్ల వయసు ఉన్న యువత శిక్షణకు అర్హులని తెలిపారు. యువత తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రైనింగ్ రీసెర్చ్ సంస్థలో సంప్రదించాలని సూచించారు. జిల్లా రవాణా శాఖ, ఐడీటీఆర్ ప్రిన్సిపాల్ ఆద్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. ఐడీటీఆర్లో ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ అనంతరం జపాన్ భాషపై తర్ఫీదు ఇస్తారని తెలిపారు. శిక్షణలో ఎంపికైన వారికి జపాన్ దేశంలో ప్రతి నెలా సుమారు రూ. 80 వేల నుంచి రూ. లక్ష వరకు వేతనం ఇచ్చే డ్రైవర్ ఉద్యోగ అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఐడీటీఆర్ కార్యాలయం ప్రిన్సిపాల్ ఫోన్ నంబర్ 94421 25075లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జపాన్ సంస్థ ప్రతినిధులు ఓసీ బుచి, రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

## జుక్కల్‌లో ఆహార భద్రతాధికారి తనిఖీలు

**-నిబంధనలు పాటించని ఆహార వ్యాపార సంస్థలపై చర్యలు**
**-ఆహార భద్రతాధికారి విక్రమ్**

కామారెడ్డి సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాజుక్కల్ పట్టణంలో ఆహార భద్రతాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో గురువారం కిరాణా, డిస్ట్రిబ్యూషన్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా కొన్ని ఆహార ఉత్పత్తులపై లేబుల్ నిబంధనలు పాటించకపోవడం, తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ వంటి వివరాలు లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. బేకరీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు గుర్తించడంతో సంబంధిత నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి విక్రమ్ మాట్లాడుతూ, ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ, గడువు తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర తప్పనిసరి వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార వ్యాపార సంస్థలపై తనిఖీలు కొనసాగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటించి, పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆహార భద్రతాధికారి విక్రమ్ సూచించారు.

## కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రానికి బాకీ ఉంది



**-బాకీ కార్డు పేరుతో బీఆర్ఎస్ దుష్ప్రచారం**
**-ఇది ఫామ్‌హౌస్ పాలన కాదు ప్రజా పాలన**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**-ప్రతిపక్ష నేతగా కేసీఆర్ విఫలం ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత పదవులకు రాజీనామా చేయాలి**
**-వేములవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 500 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన**

వేములవాడ, సెప్టెంబర్,03, తెలంగాణ పత్రిక.

బీఆర్ఎస్ పార్టీ బాకీ కార్డు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని, ఆ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..గత 1000 రోజులుగా ప్రతి పక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలం ఆయన నేపథ్యంలో గురువారం వేములవాడ పట్టణంలో కేసీఆర్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం ఇచ్చి అమలు చేయని హామీలను, ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సుమారు 500 మీటర్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని నిరసన తెలిపారు..ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న వైఫల్యాలను, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే ఈ ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను రద్దు చేయకుండా, కొత్తగా 120కి పైగా కార్యక్రమాలు, పథకాలను ప్రజల కోసం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు..లితెలంగాణకు బాకీ పడ్డది బీఆర్ఎస్ కుటుంబమేలితెలంగాణ సమాజానికి బాకీ పడ్డది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, కల్వకుంట్ల కుటుంబం, బీఆర్ఎస్ పార్టీయేనని విప్ విమర్శించారు..2014లో తెలంగాణ రాష్ట్ర అప్పు సుమారు రూ.75 వేల కోట్లు ఉండగా, బీఆర్ఎస్ పదేళ్ల పాలన అనంతరం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చడం ద్వారా తెలంగాణ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని తెంచుకుందని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల తరఫున నిర్మాణాత్మక సూచనలు చేయాలని అన్నారు. ప్రతిపక్ష నేతగా బాధ్యతలు నిర్వర్తించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించలేని కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం 1000 రోజుల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతులకు భారీ స్థాయిలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని ప్రభుత్వం చూరగొంటోందని తెలిపారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మున్సిపల్, సర్పంచ్, ఎంపీ ఎన్నికలు తదితర సందర్భాల్లో కాంగ్రెస్‌కు ప్రజల నుంచి లభించిన మద్దతే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సూచనలు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, ఫోర్త్ సిటీ అభివృద్ధి, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ వంటి కార్యక్రమాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నాయకులు తెలిపారు. ప్రజలకు వాస్తవాలను వివరించేందుకే ఈ భారీ ఫ్లెక్సీ ప్రదర్శన చేపట్టామని అన్నారు. ఇది ఫామ్‌హౌస్ పాలన కాదు.. ప్రజా పాలన అని రాబోయే రోజుల్లోనూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం, ప్రజా పాలనే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు.



# కేటీఆర్ హరీష్ రావు బీఆర్ఎస్ ఉనికి కాపాడుకోవడానికే ప్రయత్నం

-వెయ్యి రోజుల ప్రజాపాలన ప్రోగ్రెస్ రిపోర్ట్ నుకొప్పుల ఈశ్వర్ కు పంపిస్తా

-విలేకరుల సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మండిపాటు

జగిత్యాల, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



వెయ్యి రోజుల ప్రజాపాలన ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అవినీతి ఆరోపణలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీష్ రావు సిద్దంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కూడ అసెంబ్లీ కి తీసుకురావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. వెయ్యి రోజులుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ యాస భాషతో ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంటులో ప్రతి పక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీని ఏక వచనంతో సంబోధించడం కేటీఆర్ హరీష్ రావుల అహంకారానికి నిదర్శనమని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉచిత విద్యుత్తు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్లకే పరిమితమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులతో పాటు ధర్మపురి దేవుడికి సైతం శఠగోపం పెట్టారని మంత్రి గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు వేములవాడ కొండగట్టు పుణ్యక్షేత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నరని మంత్రి గుర్తు చేశారు.

**మాజీ మంత్రి కొప్పులకు వెయ్యి రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్.**

2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో ధర్మపురి ప్రజలు తనకు పట్టం కట్టారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ధర్మపురి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ ఏనాడు ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అడ్లూరి ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గ వెయ్యి రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు పంపిస్తున్నానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తాను పంపిస్తున్న ప్రోగ్రెస్ రిపోర్టులో ఎలాంటి తప్పులు ఉన్న దేనికైనా సిద్ధమేనని మంత్రి తెలిపారు. కొప్పుల మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని 411 కుల సంఘాల భవనాలకు ప్రొసీడింగ్స్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని మంత్రి ఆరోపించారు. తాను ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి కుల సంఘాల భవనాలకు నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్ బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సాగౌడ్ వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి పెగడపల్లి మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్ నాయకులు వేముల రాజు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేట పాఠశాలలో కృష్ణాష్టమి సంబరాలు

-అలరించిన శ్రీకృష్ణ, రాధల వేషధారణలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక 3




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా ఎంతో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణ మొత్తం కృష్ణనామ స్మరణతో మార్మోగింది. ఈ వేడుకలను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్సింగరావు ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుడు రాధ వేషధారణలలో కనిపించారు. తమ చిన్ని చిన్ని కృష్ణులను, రాధలను చూసి ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు ఎంతో ముగ్ధులయ్యారు బాల కృష్ణులు, రాధలు వారి ముగ్ధ మనోహరమైన రూపాలతో అందరినీ ఆకట్టుకున్నారు. వేడుకలను మరింత సంబరంగా చేయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులకు కోలాటం, ఉట్టికొట్టడం వంటి ఆటలను నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా కోలాటం ఆడుతూ, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఉట్టిని కొట్టడానికి ప్రయత్నించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ, శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. భగవాన్ శ్రీకృష్ణుడి జీవితం వారి బోధనలు నేటి యువతకు స్ఫూర్తినిస్తాయని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన పెరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పంతుల వారి శంకర్ సత్యనారాయణ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ ప్రమీల పుష్పలత స్రవంతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# 53వ పుట్టినరోజుకు 53 కిలోమీటర్ల సైక్లింగ్

-ఆరోగ్యం.. ఫిట్‌నెస్.. పర్యావరణ పరిరక్షణకు వినూత్న సందేశం

-రాజగోపాల పేట పోలీస్ కానిస్టేబుల్ నీలం సంపత్‌కు ఎస్ఐ వివేక్, సిబ్బంది అభినందనలు

నంగునూరు, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక):





పుట్టిన రోజును కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందిస్తూ వినూత్నంగా జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ నీలం సంపత్. గురువారం తన 53వ పుట్టినరోజు సందర్భంగా తన వయస్సుకు గుర్తుగా 53 కిలోమీటర్ల సైక్లింగ్ చేపట్టి ఆరోగ్యం, ఫిట్‌నెస్, క్రమశిక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సమీపంలోని గ్లాస్ బ్రిడ్జి నుంచి సిద్దిపేట వరకు సుమారు 53 కిలోమీటర్ల మేర సైకిల్‌పై ప్రయాణించిన సంపత్.. తన పుట్టినరోజును ప్రత్యేకంగా మలుచుకున్నారు. వాహనాల వినియోగాన్ని తగ్గించి సైక్లింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా తన వంతు సందేశాన్ని అందించారు. ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో పెరుగుతున్న ఒత్తిడి, జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం శారీరక వ్యాయామానికి కేటాయించాలని సంపత్ సూచించారు. సైక్లింగ్ వంటి వ్యాయామాలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా అందిస్తాయని తెలిపారు. “వయస్సు ఆరోగ్యానికి అడ్డంకి కాదు.. ఆరోగ్యంపై శ్రద్ధ, క్రమశిక్షణ ఉంటే ఏ వయస్సులోనైనా ఫిట్‌గా ఉండవచ్చు” అనే సందేశాన్ని తన 53 కిలోమీటర్ల సైక్లింగ్ ద్వారా సంపత్ ఆచరణలో చూపించారు. పుట్టినరోజు సందర్భంగా సంపత్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమాన్ని రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, పోలీస్ సిబ్బంది అభినందించారు. వ్యక్తిగత వేడుకను ప్రజలకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమంగా మార్చడం అభినందనీయమని పేర్కొన్నారు. కానిస్టేబుల్ నీలం సంపత్ చేసిన ఈ సైక్లింగ్ కార్యక్రమం నంగునూరు మండల ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతతో పాటు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ వ్యాయామం, సైక్లింగ్ వంటి మంచి అలవాట్లను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు.

# కరీంనగర్ రేకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో లో పాల్గొన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 3



కరీంనగర్ రేకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో జిల్లాలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన బి ఆర్ఎస్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొని రాస్తారోకోను విజయవంతం చేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు ప్రజలందరికీ సరిగ్గా అమలు చేయడం లేదని ఈ ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలో స్థానిక కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు శ్రీ గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పనులు చేసిన మని చెప్పుకుంటూ మా ప్రభుత్వం వచ్చి వెయ్యి రోజుల పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్నామని ఊరూరా తిరుగుతూ ప్రజలకు చెప్పుకొస్తున్నారు కానీ ప్రజలకు ఈ పథకాల వల్ల ఎలాంటి మేలు జరగలేదని మాజీ మంత్రివర్యులు శ్రీ గంగుల కమలాకర్ గారు తెలియజేసినారు

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, సెప్టెంబర్,03, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, మెరుగ్గా అందేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# కామారెడ్డి జిల్లా కు ‘మంత్రి’ యోగం

-ఎల్లారెడ్డి ఎమ్మెల్యేమదన్‌మోహన్‌రావు పేరు తెరపైకి!



కామారెడ్డి, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ విస్తరణలో కామారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ముఖ్యంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మంత్రివర్గంలో చోటు కల్పించే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కామారెడ్డి జిల్లా ఏర్పాటైంది. అయితే జిల్లా ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు ఇక్కడి నుంచి ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించలేదు. దీంతో ఈసారి జిల్లాకు మంత్రి పదవి దక్కుతుందనే ఆశలు స్థానికుల్లో నెలకొన్నాయి. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పేరు ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవల ఆయన ఢిల్లీ పర్యటనలు, పార్టీ అధిష్ఠానంతో సమావేశాలు ఈ ప్రచారానికి మరింత ఊతమిస్తున్నాయి. యువ నేతగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఆయనకు అవకాశం దక్కే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.

# గ్రామ పంచాయతీని సందర్శించిన డీఎల్ పీవో



ముధోల్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డిఎల్ పీ వో. లక్ష్మణ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి అన్వర్‌అలీకి సూచించారు. అదేవిధంగా ఇంటి, నాలా పన్నులను విధిగా చెల్లించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. వంద శాతం పన్నులను వసూలు చేయాలని పేర్కొన్నారు.కాలనీల్లో వంతులు వారిగా చెత్త బండిని తీసుకెళ్లి తడి పొడి,చెత్తను సేకరించి వేరువేరుగా చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది అందుబా టులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించా లన్నారు.

# కరీంనగర్ కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మికుల మహా ధర్నా



తెలంగాణ పత్రిక ప్రతినిధి సెప్టెంబర్ 3 కరీంనగర్

ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా బి ఆర్ టి యు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది ఇందులో భవన నిర్మాణ కార్మికులు, హామాలి కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేసినారు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి, అలాగే కార్మికుల అందరికీ 55 ఏళ్లు దాటిన వారికి 5000 పెన్షన్ అమలు చేయాలి స్టేట్ గవర్నమెంట్ లో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాట చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ ధర్నా అనంతరం అందరు కలిసి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినారు.

# జాతీయ లోక్ అదాలత్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించండి

-ఇల్లందు కోర్టుజడ్జి స్వరూప కాటం



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్3):

ఇల్లందు మండల న్యాయసేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జికోర్టు నందు గురువారం సాయంత్రం కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి స్వరూప కాటం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..ఈనెల 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా అందరు ఎస్హెచ్ఓలు బాధ్యతగా సహకరించి రాజిపడదగిన కేసులను ఇరువర్గాల సమన్వయపరిచి లోక్అదాలత్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఆయా స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించి పెద్దమొత్తంలో కేసులు రాజీ పడేవిధంగా కృషిచేసి లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు కోర్టు సూపర్డెంట్ శ్రీరంగం రామకృష్ణ, ఇల్లందు కోర్టు పరిధిలోగల పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓలు, కోర్టు కానిస్టేబుళ్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు టిఎస్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్



జగిత్యాల 03 సెప్టెంబర్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

నూతనంగా ఏర్పడిన జగిత్యాల జిల్లా పిఆర్టీయు టీఎస్ నూతన కార్యవర్గం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్నాథ్ రెడ్డి,బోయిని పెల్లి ఆనంద్ రావు,అసోసియేట్ అధ్యక్షులు నవీన్ శ్రీదేవి, ఉపాధ్యక్షులు రాజేందర్, ప్రశాంత్, శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మణస్వామి, ఉమేష్, శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాలపేట పాలిటెక్నిక్ విద్యార్థుల రాస్తారోకో

-జాతీయ రహదారిపై బతుకమ్మ ఆడి వినూత్న నిరసన

-జీవో 97 రద్దు చేయాలని డిమాండ్.

నంగునూరు, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక):



జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట జిల్లా రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. నంగునూరు మండలం ముంద్రాయి స్టేజి వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద సిద్ధిపేట--హనుమకొండ జాతీయ రహదారిపై విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రహదారిపైనే బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు, విద్యా అవకాశాలు, తమకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. జీవో 97 వల్ల విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని విద్యార్థులు స్పష్టం చేశారు. రాస్తారోకోలో పాల్గొన్న విద్యార్థినులు రహదారిపై బతుకమ్మ ఆడి తమ నిరసనను వినూత్నంగా తెలియజేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో రహదారిపై బైఠాయించి నినాదాలు చేయడంతో జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. రాస్తారోకో కారణంగా సిద్ధిపేట--హనుమకొండ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సిద్ధిపేట, మెదక్, రామాయంపేట, సంగారెడ్డి, నిజామాబాద్, గజ్వేల్ వైపు నుంచి నంగునూరు, హుస్నాబాద్, ధూళిమిట్ట, నాగరాజుపల్లి, హనుమకొండ, కోహెడ వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. నంగునూరు, హుస్నాబాద్, ధూళిమిట్ట, నాగరాజుపల్లి, హనుమకొండ వైపు నుంచి సిద్ధిపేట, మెదక్, రామాయంపేట, సంగారెడ్డి, నిజామాబాద్, గజ్వేల్ వైపు వెళ్లే వాహనాలు కూడా ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులు, అత్యవసర పనులపై వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారిపై వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్ పరిస్థితి గందరగోళంగా మారింది. సమాచారం అందుకున్న రాజగోపాలపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్సై వివేక్ ఆధ్వర్యంలో పోలీసులు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రహదారిపై రాస్తారోకో చేయడం వల్ల సాధారణ ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఆందోళనను శాంతియుతంగా విరమించాలని పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పారు. పోలీసుల విజ్ఞప్తికి విద్యార్థులు స్పందించి రాస్తారోకోను విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు విధ్వంసం అధికారం వచ్చినంక దోచుకోవడం దాచుకోవడమే దాసరి

ఓదెల సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక





ఓదెల మండల కేంద్రంలో మారుతి ఫంక్షన్ హాల్ లో గురువారం భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు రైతు విధ్వంసం పై రైతులతో సమావేశం మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరయ్యారు చాలామంది రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కష్టాలు పడుతున్నామని ఎరువులు దొరకక విత్తనాలు దొరకక సరియైన టైం కు దాన్యం అమ్మిన డబ్బులు పడక అనేక అవస్థలు పడుతున్నామని అమ్మేటప్పుడు కూడా చాలా అవస్థలు పడ్డామని కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యధిక దిగుబడి తీసుకోవడం జరిగిందని ఇప్పుడు ఎరువులు దొరకక దిగుబడి పూర్తిగా పడిపోయే పరిస్థితి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను ఒక బిచ్చగాళ్ళ లేక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు

**అనంతరం మాజీ తాజా జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మాట్లాడుతూ**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రైతులకు కష్టాలు మొదలైన అని ఎరువులు కొనాలన్నా దినుసు అమ్మాలన్న. అనేక ఇబ్బందులు గురవుతున్నారని రైతు రాజ్యమని చెప్పుకునే నాయకులు చెరువులను విధ్వంసం చేసి నల్లమట్టి అమ్ముకోవడం జరుగుతుందని కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు చెరువులను మిషన్ కాకతీయతో అభివృద్ధి చేసి అందులో వెళ్లిన మట్టిని రైతుల పొలాల్లో వేసుకొని సారవంతమైన భూములను తయారుచేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్నిదని అన్నారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి చెరువును. నల్ల మట్టి పోలీసుల నిర్బంధంతో అమ్ముకొని విధ్వంసం చేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లెక్క పనిచేసి మళ్ళీ కేసీఆర్ను ముఖ్యమంత్రి చేసే విధంగా అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు

**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ**

ఎద్దు ఏడ్చిన యవసం రైతు ఏడ్చిన రాజ్యం ఏ రోజు బాగుపడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని వ్యవసాయ సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 33 నెలలు దాదాపు 1000 రోజులు పూర్తయిన రైతులకు ప్రజలకు ఇచ్చిన హామీలు అనేకం అమలు కాలేదని విమర్శించారు కెసిఆర్ ప్రభుత్వం ఆయనలో ప్రతి నది ప్రతి చెరువు కుంట నీటితో నిండుకుండలా కళకళలాడేదని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఎక్కడ చూసినా ఇసుక దిబ్బలే కనబడుతున్నాయని అన్నారు అంతే కాకుండా రైతులకు నీటి వరదాయని కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పటివరకు దాన్ని మరమ్మతులు చేయకపోవడం ఇది ఎలా రైతులను కాపాడినట్లు అవుతుందని ఎద్దేమ చేశారు అంతేకాకుండా ఈ ఓదెల మండలంలో అనేక చెక్ డ్యాములు ధ్వంసమై ఇన్ని రోజులు అవుతున్న కనీసం దానిపై ఎలాంటి చర్యలు లేవని కెసిఆర్ ముందుచూపుతో ప్రతి నీటి చుక్కను పొదుపు చేసి రైతులకు తాగునీరు సాగునీరు అందించే ఉద్దేశంతో వాటిని నిర్మాణం చేశారని అలాంటి వాటిని విద్వాంశం చేసి ఇప్పటివరకు కూడా వాటిని మరమ్మతులకు తావు లేకుండా చేశారని అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల పేరుతో మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడుతుందని కల్యాణ లక్ష్మికి తులం బంగారం 4000 పెన్షన్ కౌలు రైతులకు 12 వేల రూపాయలు గ్రామీణ ఉపాధి హామీ మహిళలకు ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 12 వేల రూపాయలు అంతేకాకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ యువతులకు స్కూటీలు ఇస్తానని నమ్మబలికి మోసం చేశారని అంతేకాకుండా కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ముందుచూపుతో ఏ రైతైన ఆరోగ్య సమస్యలతో ఆయన ఏదైనా సమస్యతో చనిపోతే వారి కుటుంబం వీధిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరికి ఐదు లక్షల బీమా వచ్చే విధంగా రైతుబిమాను పెట్టిన ఘనత కేసీఆర్ అని దాన్ని ఈరోజు నిర్వీర్యం చేసి రైతు భీమాను కూడా రద్దుచేసి దుర్మార్గమైన పాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు అంతేకాదు అస్తమానం కెసిఆర్.ను తిట్టడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాని ఈ ముఖ్యమంత్రి నీ ఏమనాలో తెలియడం లేదని అన్నారు అంతేకాకుండా రైతులకు సన్నవడ్లకు బోనస్ పేరుతో రైతులను నట్టేట్ల ముంచాడని మండి పడ్డారు 2024లో అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ పరిస్థితి ఎలాగ ఉండేదో అందరికీ తెలుసని లో కరెంటు నీరు ఎలాంటి పరిస్థితుల్లో ఉండే అని గుర్తు చేశారు అప్పుడు ఎరువు బస్తాల కోసం చెప్పులను లైన్లో పెట్టి రోజుల తరబడి నిలిచిన్న పరిస్థితులు చూసినామని అంతేకాకుండా కరెంటు లో వోల్టేజ్ తో ఎన్నో మోటర్లు కాలిపోవడం కనులారా చూసినమని అంతే కాకుండా టేలాండు ప్రాంతాలకు నీరు అందక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కూడా చూసామని అదే కేసీఆర్ వచ్చిన తర్వాత ఏ ఒక రైతు కూడా ఆత్మహత్య చేసుకోకూడదని ఏ ఒక్క ఎకరం కూడా పంట ఎండకూడదని ఉద్దేశంతో 24 గంటలు కరెంటు పుష్కలంగా నీళ్లు కాళేశ్వరం నుండి ప్రతి ఎకరాకు అందించిన ఘనత కేసీఆర్ అని అంతేకాకుండా ఇంటింటికి నాణ్యమైన త్రాగునీరు అందించిన ఘనత కూడా కేసీఆర్కే చెందిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఏ ఒక్కటి కూడా కొనసాగించకుండా అన్ని క్రమక్రమేనా తగ్గించుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో పాటు తాజా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి టిఆర్ఎస్ పార్టీ సర్పంచులు మధ్యన వేణి రవి యాదవ్ గ్యార వేణి విజయ నాగరాజు జీల రాజు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ మండల యువజన నాయకుడు మ్యా డ గోని శ్రీకాంత్ గౌడ్ కొలనూరు ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి మాజీ సర్పంచులు ఓజ్జా శ్రీనివాస్ ఆళ్ల రాజి రెడ్డి గోవిద్దుల ఎల్ల స్వామి యాదవ్ గుండేటి మధు యాదవ్ పోతుగంటి రాజు బోడ కుంటి నరేష్. బి కుమార్ తీర్థాల కుమార్.. అంబాల కుమార్. రాచర్ల కుమార్. ఎండి సర్వర్. ఆ రెల్లి మొండయ్య. సెనవేన మొండయ్య పోలోజు రమేష్ తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# హరిపురం గ్రామంలో ఘనంగా వన భోజన మహోత్సవం

ఓదెల సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో గురువారం వన భోజన మహోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ ఐక్యంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు మంచి దిగుబడులు రావాలని, గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ ప్రజలందరూ తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మెదక్ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తా

-మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు
-సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో ప్రత్యేక సమావేశం
-క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు
-ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 సెప్టెంబర్

మెదక్ నియోజకవర్గ ఆరోగ్య రంగం మరియు వైద్య విద్య అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక చొరవతో మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సులు మంజూరయ్యాయి. మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఈరోజు హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో మెదక్ ప్రాంతంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మెదక్ నర్సింగ్ కాలేజీ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవల బలోపేతం, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చ జరిగినట్లు సమాచారం.మెదక్ నర్సింగ్ కాలేజీకి రెండు ఆధునిక బస్సుల మంజూరు ఈ ప్రయత్నాల్లో ఒక ముఖ్యమైన ఫలితంగా నిలిచింది. బస్సుల అందుబాటుతో విద్యార్థుల రవాణా సమస్యలు తగ్గడంతో పాటు కాలేజీకి సంబంధించిన విద్యా, ప్రాక్టికల్ కార్యకలాపాలకు మరింత సౌకర్యం కలగనుంది. మరోవైపు మెదక్ ప్రజలు ఎంతోకాలం గా ఎదురుచూస్తున్న క్రిటికల్ కేర్ సెంటర్ ప్రారంభంపై కూడా దృష్టి సారించారు. క్రిటికల్ కేర్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని సమావేశంలో వెల్లడైంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే అత్యవసర మరియు తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది.మెదక్ నియోజకవర్గాన్ని ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేస్తూ మరిన్ని అభివృద్ధి చర్యలను ముందుకు తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు షులు పంపిణీ చేసిన సర్పంచ్ కట్ట రాజేందర్



జగిత్యాల, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ మోరపెల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నుండి వచ్చిన షూలను విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ పాలకవర్గం చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతు ప్రభుత్వం నుండి నోట్ బుక్స్ టెస్ట్ బుక్స్ షూస్ మధ్యాహ్న భోజన పథకం తదితర ఎన్నో సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణుడి వేషంలో చిన్నారుల సందడి

-దర్గపల్లి ఎంపీయూపీఎస్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు
-రాధమ్మ, గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులు



నంగునూరు, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక):

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం దర్గపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఎంపీయూపీఎస్ లో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధమ్మ, గోపికల వేష ధారణలో పాల్గొని సందడి చేశారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, ఉత్సాహ భరితమైన ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు వేణువు, నెమలి పింఛంతో ముస్తాబై చూపరులను ఆకట్టుకోగా, రాధమ్మలు, గోపికల వేషధారణలో పాల్గొన్న విద్యార్థినులు సంప్రదాయ వస్త్ర ధారణతో అలరించారు. చిన్నారుల ప్రదర్శనలను చూసి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంబర్ల శైలజ రమేశ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు, రాధమ్మ, గోపికల వేషధారణలో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్ననాటి నుంచే పరిచయం చేయవచ్చని తెలిపారు. పిల్లల్లో కేవలం విద్యా సామర్థ్యమే కాకుండా సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక స్పృహ పెంపొందించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో పండుగల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు పండుగల ప్రాధాన్యత, వాటి వెనుక ఉన్న విలువలు సులభంగా అర్థమవుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. పుస్తక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహద పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు యాదవరెడ్డి, నాగలత, పరమేశ్వరి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, వార్డు సభ్యులు గొడుగు ప్రసాద్, విజయ నారాయణరెడ్డి, నరేందర్ రెడ్డి, జీల శ్రీనివాస్, ఆనంద్, రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు సహాయం

-పడకల్ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 03

తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన జోగు రామచంద్రయ్య భార్య వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూన్న విషయం పడకల్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి వారింటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి రామచంద్రయ్య 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా మనం మాట్లాడుతూ, నిరుపేద కుటుంబలకు అన్ని విధాలుగా అండగా ఉంటారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి బూరిగాళ్ల నరసింహ, జోగు రామచంద్రయ్య, తుళ్ళ తిరుపతి గౌడ్, ఎండి బషీర్, ఎండి గౌస్, లక్ష్మీనారాయణ, గ్రామస్తులు ఉన్నారు.

# చింతగుట్ట గరుడాంజనేయ సన్నిధిలో అహోరాత్ర సర్వసూక్త

-గరుడ మహామన్యుసూక్త యాగం
-ఐదు రోజుల పాటు నిరంతరాయంగా యాగం--హోమం
-11 మంది హనుమాన్ దీక్ష మాలాధారణ
-భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి సమర్పించాలని ఆలయ ధర్మకర్తల పిలుపు





నంగునూరు, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామము అంజనాద్రిలోని చింతగుట్ట శ్రీ గరుడాంజనేయ స్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఆలయ ప్రాంగణంలో అహోరాత్ర సర్వసూక్త--గరుడ మహామన్యుసూక్త యాగం, హోమ కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు ఈ యాగాన్ని నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. యాగం ప్రారంభోత్సవ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్చారణలు, హోమాగ్ని జ్వాలలతో భక్తిభావం నెలకొంది. స్వామివారి అనుగ్రహం, లోకక్షేమం, సర్వజన శాంతి, సుఖసంతోషాల కోసం ప్రత్యేకంగా ఈ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**11 మంది హనుమాన్ దీక్ష మాలాధారణ**

యాగం సందర్భంగా 11 మంది భక్తులు హనుమాన్ దీక్షను స్వీకరించి మాలాధారణ చేశారు. భక్తిశ్రద్ధలతో దీక్షను చేపట్టిన వారు యాగ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**నిరంతరాయంగా ఐదు రోజుల పాటు యాగం**

ఈ యాగం ఐదు రోజుల పాటు ఆపకుండా అహోరాత్రంగా కొనసాగుతుందని ఆలయ ధర్మకర్త బెజగం రవీంద్ర ప్రసాద్--నర్మద తెలిపారు. యాగంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక మంత్రోచ్చారణలు, హోమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**నెయ్యి సమర్పిస్తే పుణ్యఫలం**

యాగానికి హాజరయ్యే భక్తులు తమ శక్తికి అనుగుణంగా కనీసం 100 గ్రాములు లేదా అంతకంటే ఎక్కువ పరిమాణంలో నెయ్యి తీసుకువచ్చి యాగంలో సమర్పించవచ్చని ధర్మకర్త తెలిపారు. యాగంలో నెయ్యి సమర్పించడం ద్వారా భక్తులకు పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసం ఉందన్నారు. భక్తులు ఈ పవిత్ర యాగ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుని యాగంలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త కోరారు.

**భక్తులకు ఆధ్యాత్మిక అవకాశం**

అహోరాత్రంగా కొనసాగే ఈ మహాయాగంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. యాగం జరిగే ఐదు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నందున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. "భక్తిశ్రద్ధలతో యాగంలో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందండి" అని ఆలయ ధర్మకర్త బెజగం రవీంద్ర ప్రసాద్--నర్మద భక్తులకు పిలుపునిచ్చారు.

## కేజీబీవీ ఓదెలలో "మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్"కు శ్రీకారం



ఓదెల సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక

ఓదెల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు: పుస్తకాల్లోని జ్ఞానాన్ని దాటి, "ఆలోచించు.. ప్రయోగించు.. సృష్టించు.. ఆవిష్కరించు" అనే దృక్పథంతో విద్యార్థులను భవిష్యత్ ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే దిశగా కేజీబీవీ. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారు ఎదుర్కొనే సమస్యలకు స్వయంగా పరిష్కారాలను ఆలోచించి రూపొందించేలా ప్రోత్సహించేందుకు "మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని టి-వర్క్స్ మరియు డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ సంయుక్తంగా నిర్వహిస్తోంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డిజైన్ థింకింగ్, సమస్య పరిష్కారం, సృజనాత్మక ఆలోచన, ఐడియా జనరేషన్, ప్రోటోటైపింగ్ మరియు ప్రాక్టికల్ లెర్నింగ్ వంటి అంశాలపై శిక్షణ అందించనున్నారు. తమ పరిసరాల్లోని సమస్యలను గుర్తించడం, వాటిని అర్థం చేసుకోవడం, కొత్త ఆలోచనలను రూపొందించడం, వాటిని ప్రోటోటైప్‌లుగా అభివృద్ధి చేయడం వంటి ప్రక్రియల ద్వారా విద్యార్థుల్లో చేసి నేర్చుకునే విధానాన్ని పెంపొందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ప్రయోగాత్మక దృక్పథం మరియు ఆవిష్కరణ సామర్థ్యం మరింతగా అభివృద్ధి చెందుతాయని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులను కేవలం నేర్చుకునే వారిగా కాకుండా, సమస్యలను గుర్తించి పరిష్కారాలను సృష్టించే భవిష్యత్ మేకర్లుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కే జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో సేవ సంకల్ప అభియాన్ నిర్వహణ

కామారెడ్డి ,సెప్టెంబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




భారతీయ జనతా పార్టీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో నేరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్జిల్లా కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ గుజరాత్ ముఖ్య మంత్రిగా 13 సంవత్సరాలు, భారత ప్రధానిగా 12 సంవత్సరాలు మొత్తం 25 సంవత్సరాల కాలం నిర్విరామంగా ఒక్క రోజు కూడా సెలవు లేకుండా ప్రజా సేవకి అంకితం అయిన గౌరవ నరేంద్ర మోదీ సేవ సంకల్పానికి ప్రతీకగా బీజేపీ దేశ వ్యాప్తంగా ఆయన పుట్టిన రోజు ఈ నెల సెప్టెంబర్ 17 నుండి వచ్చే నెల అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప అభియాన్పేరిట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ సూచించిందని అందులో భాగంగా కామారెడ్డి జిల్లా లో కూడా అన్ని మండలాల్లో గ్రామగ్రామాన బూత్ స్థాయిలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

GENERAL NEWS

## బస్సు మాత్రం పల్లె వెలుగు.. బస్ బోర్డ్ ఎక్స్ ప్రెస్

-మోసపోతున్న ప్రయాణికులు...
-ఆర్టీసీలో బస్సుల రంగే కదా ప్రధాన సూచిక
-బస్సు రంగు నైనా మార్చండి లేదా బస్సు బోర్డైనా మార్చండి




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)




ఆర్టీసీ బస్సులో బుధవారం నేను భీంరావు పాటిల్ ప్రయాణం చేయడానికి ఇచ్చోడలో అదిలాబాద్ వెళ్లడానికి రోడ్డుపై నిలబడి ఉన్న అంతలోనే నిర్మల్ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు నాకు దూరం నుండి కనబడుతుంది సరే కదా ఆర్డినరీ బస్సు అనుకొని బస్సు ఆపాను. కానీ తీరా అది నా దగ్గరకు వచ్చేసరికి అది ఎక్స్ ప్రెస్ బోర్డుతో అదిలాబాద్ అని రాసి ఉంది. నాకు కావాల్సింది పల్లె వెలుగు ఆర్డినరీ బస్సు రంగు మాత్రం పల్లె వెలుగు బోరు మాత్రం ఎక్స్ ప్రెస్ ఉంది. దీంతో ఇచ్చోడ నుండి అదిలాబాద్ ఆర్డినరీ పల్లె వెలుగు బస్సు కి 40 మాత్రమే కానీ పల్లె వెలుగు బస్సు అయినా ఎక్స్ ప్రెస్ బోర్డు ఉండటంతో 60 చెల్లించి అదిలాబాద్ వెళ్లడం జరిగింది. ఆర్టీసీ యాజమాన్య మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం ద్వారా అదేవిధంగా పురుషుల నుంచి అధిక లాభాలు పొందడానికి ఆర్డినరీ బస్సులను ఎక్స్ ప్రెస్ బోర్డుతో తిప్పుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ యాజమాన్యం ప్రజలకు తప్పు సంకేతాలు ఇవ్వకుండా జాగ్రత్త వహించాల్సిందిగా ప్రయాణికుల తరపున భీంరావు పాటిల్ కోరుతున్నాను.

## పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

-బాల కృష్ణుల వేషధారణతో సందడిగా కృష్ణాష్టమి వేడుకలు



తానూర్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





తానూర్ మండలంలో గురువారం ప్రభుత్వ,ప్రైవేటు,పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో, ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల, వేషధారణలతో అలరించారు. ఉట్టి కొట్టడం కోలాటాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణుడు కుచేలుడి స్నేహాన్ని, శ్రీకృష్ణుని గొప్పతనాన్ని భారతాన్ని చిన్నారులకు వివరించారు. వేడుకల సందర్భంగా ఆయా పాఠశాల ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రబింద్ర పాఠశాలలో కృష్ణాష్టమి సంబరాలు




ముధోల్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ప్రైమరీ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు ముందస్తు గా ఘనంగా నిర్వహించారు. విద్యా ర్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధార ణలు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉట్టి వేడుకల్లో ఆనంద ఉత్సవాన్ని ప్రద ర్శించి ఉట్టిని కొట్టి సాంస్కృతిక పాటల పైన నృత్యాలు చేశారు.కృష్ణాష్టమి వేడుకలు చాలా విశిష్టమైన చరిత్ర గలదని శ్రీకృష్ణుని తల్లిప్రేమకు నిర్వచనంగా ప్రేమ ఆ ప్యాయతకు ప్రతి బింబమని పాఠశా ల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ రూరల్ మండలస్థాయి హెచ్‌జీఎఫ్ క్రీడా పోటీల షెడ్యూల్ విడుదల

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 3

కరీంనగర్ రూరల్ మండలస్థాయి హెచ్‌జీఎఫ్ క్రీడా పోటీల షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ అంశాల్లో అండర్-14, అండర్-17 విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వాసవి, మండల క్రీడా కార్యదర్శి రమేశ్ తెలిపారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియం వేదికగా ఈ నెల 10వ తేదీన బాలికలకు, 11వ తేదీన బాలురకు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వారు



వెల్లడించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వారి ప్రతిభ ఆధారంగా జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ తయారీ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వాసవి మాట్లాడుతూ, క్రీడాకారులు మంచి క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని సూచించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల క్రీడా కార్యదర్శి రమేశ్‌తో పాటు పీడీలు శ్రీనివాస్, సౌజన్య, సంతోష్, డోనియల్, రాజు, అశోక్, లీలారాణి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.15 లక్షల ప్రమాద బీమా




తెలంగాణ పత్రిక, దమ్మపేట, సెప్టెంబర్ 03

దమ్మపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందికి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా సంవత్సరానికి రూ. 755/- ప్రీమియంతో రూ. 15 లక్షల ప్రమాద బీమా చేయించారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ చేస్తున్న పోస్టల్ సిబ్బంది మాట్లాడుతూ 18 నుండి 66 సంవత్సరాల వయస్సు ఉన్న ఎవరైనా ఈ పాలసీ తీసుకోవడానికి అర్హులు అన్నారు, ప్రమాదవశాత్తు మరణం లేక శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ. 15 లక్షలు నామినీకి అందుతాయి అని, పాలసీదారు మరణిస్తే పిల్లల చదువులకు రూ. 1 లక్ష, పెళ్లి కోసం మరో రూ. 1 లక్ష, ఆసుపత్రిలో చికిత్స కోసం రూ. 1 లక్ష వరకు క్లెయిమ్ చేసుకోవచ్చు అని, ఐసీయూలో ఉంటే రోజుకు రూ. 2,000, సాధారణ గదికి రోజుకు రూ. 1,000 ఇస్తారు అన్నారు. చేయి లేదా కాలు విరిగితే రూ. 25,000 లభిస్తాయి అన్నారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం అదనంగా రూ. 30,000 వరకు వస్తాయి అన్నారు. ఇన్సూరెన్స్ చేయిస్తున్నందుకు పంచాయతీ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, సిబ్బంది రాఘవులు, అన్నవరం, రామకృష్ణ, రాంబాబు, నాగు, బసవయ్య తదితరులు ఉన్నారు.




# 2బీహెచ్‌కేలు అర్హులకు కేటాయించాలి

-22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లు పూర్తయి ఏళ్లు గడుస్తున్నా అర్హులైన పేదలకు కేటాయించకపోవడం దారుణమన్నారు. పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే అర్హులకు కేటాయించాలని, 22ఏ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యానికి నిరసనగా దుండిగల్ గండిమైసమ్మ తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నేతృత్వంలో




బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్‌ను కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను ఆకట్టుకుందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పేదల కోసం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను ఖాళీగా ఉంచకుండా అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హత కలిగిన పేదలకు ఇళ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసి, లబ్ధిదారులకు సకాలంలో ఇళ్లు అందించాలని కోరారు. మరోవైపు 22ఏ జాబితాలో ఉన్న భూముల సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. భూములపై హక్కులు, లావాదేవీల విషయంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని శంభీపూర్ రాజు హెచ్చరించారు. ప్రజల ఇబ్బందులు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని, పేదల ఇళ్లు, భూముల సమస్యలపై మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హియరింగ్ (వ్యక్తిగత విచారణ) ముమ్మరంగా కొనసాగాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 02 సెప్టెంబర్

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. హియరింగ్ (వ్యక్తిగత విచారణ) ముమ్మరంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.శివంపేట్ మండలం కొత్తపేట్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ హియరింగ్ కేసులను నర్సాపూర్ ఆర్డిఓ, రామకృష్ణ తాసిల్దార్ కమలాద్రి తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివంపేట మండలం కొత్తపేట గ్రామమును సందర్శించి SIR కు సంబంధించి ఓటరు జాబితాలో గుర్తించబడిన తప్పుల సవరణకు జారిచేసినటువంటి నోటీసుల విచారణ ప్రక్రియను మరియు దీూూ ఖజూజూ నందు నమోదు చేసి AERO login కు పంపు విదానము మరియు AERO Login నందు



ధృవీకరణ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటు నమోదు ఉండాలని మరియు అనర్హత కలిగిన ఓటును తొలగించాలని, SIR ప్రక్రియ ఖచ్చితత్వంతో జరగాలని సూచించారు. కోతపేట గ్రామానికి సంబంధించి 187 (ఏనామలీస్) పేరు మరియు వయసు పొరపాట్లు, 2002 సంవత్సరమునకు సంబంధించి ఓటరు/ వారి పూర్వికుల



పేరుతో జతచేయలేకపోవడం వంటి మొత్తం 227 తప్పులను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇప్పటి వరకు 78 మంది వారికి సంబందించిన డాకుమెంట్లు సమర్పించగా ఆన్లైన్ నందు నమోదు చేయడం జరిగినది. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్ సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యాలయం పై దాడిని నిరసిస్తూ... సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మరియు సంత్ రవిదాస్ చిత్రపటానికి నల్ల రంగు పూసి అవమానించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు మామిడి హరీష్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మామిడి హరీష్ గారు మాట్లాడుతూ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడి అత్యంత అప్రజాస్వామికమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బిజెపిని ఎదుర్కొనే ధైర్యం



లేకనే పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడ్డారని విమర్శించారు.అదేవిధంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ మాటాడుతూ సమాజ సేవకులు సంత్ రవిదాస్ చిత్రపటానికి నల్ల రంగు వేసి కాంగ్రెస్ నాయకులు అవమానించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న కాంగ్రెస్ బిజెపి ఎదుగుదలను తట్టుకోలేక బిజెపి కార్యాలయం పైన, బిజెపి నాయకుల పైన దాడులు చేస్తుందని పేర్కొన్నారు.వెయ్యి రోజుల పరిపాలన వైఫల్యాన్ని పక్కదారి పట్టించడానికి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసి కాంగ్రెస్ ఆట మొదలెట్టిందని, ఆట ముగింపు దిశగా బిజెపి తీసుకెళ్తుందని, కాంగ్రెస్ మితిమీరిన అరాచకాలకు తగిన బుద్ధి చెప్తామని తెలియజేశారు. రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
సెప్టెంబర్ 04 2026
కరీంనగర్


# అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం.. తూతూమంత్రం కూల్చివేతలు









**-నోటీసులు.. డ్రిల్లింగ్‌లు.. ఆపై మళ్లీ యథావిధిగా నిర్మాణాలు**

**-కుత్బుల్లాపూర్‌లో భవన నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ? ప్రజల భద్రతకు బాధ్యత ఎవరిది?**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3,

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో అక్రమ, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలపై స్థానికుల్లో ఆందోళన పెరుగుతోంది. చిన్నచిన్న ప్లాట్లలో అనుమతులకు మించి అంతస్తులు నిర్మిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్డు వెడల్పు, డ్రైనేజీ, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, పక్క భవనాల భద్రత వంటి అంశాలను పట్టించుకోకుండా నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత అధికారులు వచ్చి నోటీసులు ఇవ్వడం, కొంత భాగాన్ని తొలగించడం, అనంతరం అదే నిర్మాణం మళ్లీ కొనసాగడం పరిపాటిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గచ్చిబౌలి ఘటన.. రెండు ప్రాణాలు బలైనా గుణపాఠం లేదా?**

ఇటీవల గచ్చిబౌలిలో అనధికారికంగా నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందడం అక్రమ నిర్మాణాలపై మరోసారి తీవ్ర ప్రశ్నలను లేవనెత్తింది. 50 చదరపు గజాల స్థలంలో నాలా సమీపంలో నిర్మిస్తున్నట్లు అధికారులు, వార్తా కథనాలు పేర్కొన్న ఆ భవనం కూలిపోవడంతో పక్క భవనాలకు కూడా నష్టం వాటిల్లింది. ఫిర్యాదు వచ్చిన తర్వాత గతంలో నిర్మాణాన్ని నిలిపివేసి భవనాన్ని సీజ్ చేసినప్పటికీ, నిర్మాణం తిరిగి ప్రారంభమైనట్లు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ వెల్లడించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ, ఫిర్యాదులపై అధికారులు తీసుకుంటున్న చర్యలు, నిర్మాణం తిరిగి కొనసాగకుండా చేపడుతున్న చర్యలపై ప్రశ్నలు తలెత్తాయి. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం మొదలైన దశలోనే ఎందుకు అడ్డుకోవడం లేదన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

**మియాపూర్‌లోనూ ఇదే చర్చ.. అనుమతి ఎవరిచ్చారు?**

మియాపూర్‌లో రెండు భవనాల మధ్య నిర్మాణానికి సంబంధించిన ఘటనలోనూ స్థానికులు అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణానికి అనుమతి ఎవరిచ్చారని ప్రశ్నించిన సమయంలో సంబంధిత నిర్మాణదారుడు అధికారులపై చేసినట్లు చెబుతున్న రూ.14 లక్షల చెల్లింపుల ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ మొత్తానికి సంబంధించిన ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ధ్రువీకరించిన ఆధారాలు లేదా దర్యాప్తు ఫలితాలు వెలువడితేనే వాటిని వాస్తవాలుగా పరిగణించాలి. అందువల్ల ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

**దేవేంద్రనగర్‌లో పరిస్థితి ఏమిటి?**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దేవేంద్రనగర్‌లోనూ చిన్న స్థలాల్లో అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. మీరేం చేసుకుంటారు చేసుకోండి మేము అంతా మేనేజ్ చేసుకున్నాం అనే మాటలు వినిపిస్తున్నాయి ఏ బిల్డర్ దగ్గరికి వెళ్లినా, మమ్మల్ని ఎవరేం చేస్తారంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిర్మాణాల ఎత్తు, పక్క భవనాలకు అవసరమైన దూరం, పార్కింగ్, రోడ్డు వెడల్పు, డ్రైనేజీ వంటి అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్న డిమాండ్ ఉంది. "ఫిర్యాదు వచ్చిన తర్వాతే చర్యలు ఎందుకు? నిర్మాణం ప్రారంభమైనప్పుడే పర్యవేక్షణ ఎందుకు ఉండదు?" అన్నది స్థానికుల ప్రశ్న. ావి నారాయణరెడ్డి నగర్‌లోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ అనుమతులు ఉన్నా, అనుమతించిన ప్లాన్‌కు భిన్నంగా అదనపు అంతస్తులు లేదా నిర్మాణాలు చేపడుతున్నారా? అన్నదానిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

అనుమతి ఒక ప్లాన్‌కు.. నిర్మాణం మరో విధంగా ఉంటే దానికి బాధ్యులెవరు? అనుమతించిన అధికారులు తనిఖీ చేశారా? నిర్మాణదశలోనే ఉల్లంఘనలను ఎందుకు గుర్తించలేకపోయారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**రాజీవ్‌గాంధీనగర్‌లోనూ ఇదే తీరు?**

రాజీవ్‌గాంధీనగర్‌లోనూ చిన్న స్థలాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలపై స్థానికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా ఉన్న మాజీ కార్పొరేటర్ సుజాత కూడా ఇలాంటి అక్రమ నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. భవనానికి అనుకొని మరో భవనం నిర్మాణం చేపట్టడం వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు తలెత్తి అవకాశం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. భవనం పక్కనే మరో నిర్మాణం చేపట్టే సమయంలో పునాది కోసం లోతుగా తవ్వకాలు చేపడితే పక్క భవనాల స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉంటుందన్నారు. నిర్మాణ నిబంధనల్లో భద్రత, సెట్‌బ్యాక్‌లు, నిర్మాణ స్థిరత్వం, పక్క భవనాల రక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంది. కాబట్టి ఫిర్యాదు వచ్చిన తర్వాత చర్య తీసుకోవడం కంటే నిర్మాణం ప్రారంభమైన దశ నుంచే పర్యవేక్షణ అవసరమని ఆమె అన్నారు ఇప్పటికైనా అధికారులు ఇలాంటి అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోయకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మహాదేవపురంలోనూ అధికారుల తనిఖీలు అవసరం**

మహాదేవపురం ప్రాంతంలోనూ అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సమాచారం. రోడ్డు, డ్రైనేజీ, భవనాల మధ్య దూరం, నిర్మాణ ఎత్తు వంటి అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నది అధికారులు స్పష్టంచేయాల్సిన అవసరం ఉంది.

**నోటీసులు సరిపోతాయా? కూల్చివేతలు ఎందుకు అసంపూర్తిగా ఉన్నాయి?**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, కేవలం స్లాబ్‌లో కొంత భాగాన్ని డ్రిల్ చేసి, స్టీల్‌ను అలాగే వదిలి వెళ్లడం వల్ల నిర్మాణం పూర్తిగా ఆగిపోతుందా? అన్నది స్థానికుల ప్రశ్న. చర్య నిజంగా అమలైతే నిర్మాణం తిరిగి కొనసాగకుండా పటిష్ఠమైన చర్యలు ఉండాలి. లేకపోతే కొంత భాగం తొలగించిన తర్వాత మళ్లీ నిర్మాణం కొనసాగితే గత చర్యలన్నీ కేవలం తూతూమంత్రం చర్యలుగానే మిగిలిపోతాయని ప్రజలు అంటున్నారు.

**చట్టంలో అధికారాలకు కొదవ లేదు.. అమలులోనే సందేహాలు.?**

అనధికార నిర్మాణాలపై చర్యలకు చట్టపరమైన నిబంధనలు ఉన్నాయి. " జిహెచ్ఎంసి యాక్ట్ "లోని సెక్షన్ 452 ప్రకారం చట్టం, భవన నిబంధనలు లేదా బైలాస్‌కు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించేందుకు కమిషనర్ చర్యలు తీసుకోవచ్చు. నిర్మాణాన్ని కొనసాగించకుండా ఆదేశించే అధికారమూ ఉంది. అలాగే సెక్షన్ 456 కింద ప్రమాదకరంగా లేదా కూలిపోయే స్థితిలో ఉన్న నిర్మాణాల విషయంలో యజమాని/ఆక్యుపియర్‌కు భద్రతా చర్యలు, తొలగింపు లేదా మరమ్మతులకు సంబంధించి నోటీసులు ఇవ్వవచ్చు. అధికారిక భవన అనుమతుల్లోనూ మంజూరు చేసిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం చేపట్టాలని, ఉల్లంఘనలు ఉంటే నిర్మాణం కూల్చివేతతో పాటు చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుందని స్పష్టంగా పేర్కొంటున్నారు. యజమాని, బిల్డర్, ఆర్కిటెక్ట్, స్ట్రక్చరల్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్‌ల బాధ్యతలను కూడా అనుమతి నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. "అయితే ప్రశ్న ఒక్కటే---చట్టం ఉంది.. అధికారులు ఉన్నారు.. తనిఖీ వ్యవస్థ ఉంది.. మరి అక్రమ నిర్మాణాలు ఎందుకు ఆగడం లేదు?

**అధికారుల పాత్రపై సమగ్ర విచారణకు డిమాండ్...!!**

ఒక నిర్మాణానికి అనుమతి ఇచ్చిన తర్వాత అది మంజూరు చేసిన ప్లాన్ ప్రకారమే జరుగుతోందా లేదా అన్నది తనిఖీ చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగానిదే. అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు వచ్చినప్పుడు కేవలం పైపై చర్యలకు పరిమితం కాకుండా నిర్మాణానికి అనుమతి ఎలా వచ్చింది? ఎవరు పరిశీలించారు? ఎప్పుడు తనిఖీ చేశారు? ఉల్లంఘన గుర్తించిన తర్వాత ఏ చర్య తీసుకున్నారు? చర్య తర్వాత నిర్మాణం మళ్లీ ఎలా కొనసాగింది? అన్న అంశాలపై పూర్తి రికార్డు ఆధారిత విచారణ జరగాల్సిన అవసరం ఉంది. అక్రమ నిర్మాణాలకు అధికారులు ఎవరైనా సహకరించారా? అనుమతుల ప్రక్రియలో అక్రమాలకు తావిచ్చారా? అనే ఆరోపణలు ఉంటే వాటిని కూడా స్వతంత్ర దర్యాప్తు ద్వారా నిర్ధారించాల్సిన అవసరం ఉంది. నిరాధార ఆరోపణలను నిజాలుగా చూపడం కాకుండా, బాధ్యులెవరైనా ఉంటే ఆధారాలతో తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల భద్రతే ప్రధానం.. ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాలి**

గచ్చిబౌలి ఘటనలో రెండు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఏర్పడింది. ఇటీవలే అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలకు సంబంధించిన తనిఖీలు, కూల్చివేతలు ఇతర ప్రాంతాల్లో కూడా చేపట్టినట్లు అధికారిక/వార్తా నివేదికలు వెల్లడించాయి. కుత్బుల్లాపూర్ పరిధిలోని దేవేంద్రనగర్, రావి నారాయణరెడ్డి నగర్, రాజీవ్‌గాంధీనగర్, మహాదేవపురం తదితర కాలనీల్లో అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించి, అనుమతులు--నిర్మాణాలు సరిపోలుతున్నాయా లేదా అన్నది పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం పూర్తయ్యే వరకు వేచి చూసి.. ఫిర్యాదు వచ్చిన తర్వాత కొంత భాగం కూల్చి.. మళ్లీ అదే నిర్మాణం కొనసాగితే ప్రజల భద్రతకు హామీ ఎవరు? ఇకనైనా అధికారులు పూర్తిస్థాయి తనిఖీలు, పారదర్శక చర్యలు, బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాల విషయంలో స్పష్టమైన సందేశం ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "చర్యలు కాగితాలపై కాదు.. క్షేత్రస్థాయిలో కనిపించాలి" అన్నదే ప్రస్తుతం కుత్బుల్లాపూర్ ప్రజల ప్రధాన డిమాండ్.

## లబ్ధిదారులకు స్మార్ట్ కార్డుల అందజేత

ముధోల్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు  సంక్షేమ పథకాలను మరింత సులభతరం చేసేందుకు స్మార్ట్ కార్డుల పంపిణీ చేస్తుందని అష్ట సర్పంచ్ రావుల లావణ్య - శ్రీనివాస్ అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని అష్ట గ్రామపంచాయతీ కార్యాల యంలో సర్పంచ్ చేతుల మీదుగా 903 స్మార్ట్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు. స్మార్ట్ కార్డుల తో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల వివరాలను సులభంగా పొందవచ్చు న్నారు. గ్రామంలో ఇప్పటివరకు 220 కొత్త రేషన్ కార్డులు మంజూరు కావడం జరిగిందన్నారు. నిరంతరం గా రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగ తుందని మీ సేవలో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సావిత్ర కోటయ్య, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, రేషన్ డీలర్ లోలం భూమన్న, వార్డు సభ్యులు ప్రమీల సురేష్, చిన్నన్న, బొంగు సాయిలు, సాయిలు, రజిత, సునీత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బలరామ్ యాదవ్ ఆర్థిక భరోసా

**-శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి కుటుంబానికి రూ.15 వేల సాయం**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ : 03(తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన కాశీం వల్లి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ కుటుంబానికి అండగా నిలిచారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బలరామ్ యాదవ్ రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, క్లిష్ట పరిస్థితుల్లో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న బలరామ్ యాదవ్‌ను స్థానికులు అభినందించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు..

# చించోలి బి గ్రామాన్ని సందర్శించిన నిర్మల్ జిల్లా కలెక్టర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ భవేష్ మిశ్రా ఈరోజు చించోలి బి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న వ్యవసాయ కార్యక్రమాలు, రైతుల పరిస్థితులు మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్రికల్చరల్ కాలేజ్, ఆదిలాబాద్‌కు చెందిన వ్యవసాయ విద్యార్థులు కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, గ్రామంలో తమ ఆర్ ఏ డబ్ల్యు ఈ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలు, రైతులతో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు మరియు వ్యవసాయ సంబంధిత కార్యకలాపాల గురించి వివరించారు. కలెక్టర్ గారు విద్యార్థులతో మాట్లాడి, వారి కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులతో కలిసి పనిచేయడం ద్వారా వ్యవసాయ రంగంపై ప్రాక్టికల్ అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ




ముధోల్:03సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోరిగాం సర్పంచ్ కల్లెడ కిష్టయ్య అన్నారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన డిజిటల్ రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. దీంతో సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు లేక గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రేషన్ కార్డులు కోసం మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. రేషన్ దుకాణాల్లో డిజిటల్ కార్డులతో సేవలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో కాంగ్రెస్ 1000 రోజుల సంబరాలు




ఇల్లంతకుంట, సెప్టెంబర్ 3 తెలంగాణ పత్రిక

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి వివేకానంద చౌరస్తా వరకు జరిగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎం.రాజు, ఫ్యాక్స్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణా రెడ్డి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన అందుతోందన్నారు.మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, సర్పంచులు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# బీరుపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు చైర్మన్ పాలకవర్గం సభ్యులు వినతిపత్రం

బీరుపూర్, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సుమారు వేయి సంవత్సరాల ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అభివృద్ధి పనుల నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరువతో అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరుతూ ఆలయ చైర్మన్ పాలక మండలి సభ్యులు స్థానిక ప్రజా ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు తరలివచ్చే ఈ క్షేత్రంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సౌకర్యాలు విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే దాతలు భక్తుల సహకారంతో కోటి రూపాయల వ్యయంతో ఆలయ మండపం వెడల్పు గోపుర నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి దాదాపు 5 కోట్ల నిధులు అవసరమని ఇందులో భాగంగా ప్రాకార మండపం యాగశాల హనుమాన్ మందిరం రాజగోపురం ఆలయం చుట్టూ విస్తరణ కోనేరు పునర్నిర్మాణం ఘాట్ రోడ్డు వెడల్పు జాతర ప్రాంతానికి వచ్చే రెండు రహదారుల విస్తరణతో పాటు శిథిలావస్థకు చేరిన రథశాల పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. వినతిపై మంత్రి అడ్లూరి సానుకూలంగా స్పందిస్తూ ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీర్నెని శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ ఎలమట్ల హరీష్ ఉప సర్పంచ్ ఎనగంటి జితేందర్ ఆలయ కమిటీ సభ్యులు చల్ల లక్ష్మణ్ యాదవ్ చెన్న గంగాధర్ ఎనగంటి సతీష్ యశోద రమేష్ చెట్టిపల్లి సత్యనారాయణ ఆలయ పూజారులు పెద్ద సంతోష్ చిన్న సంతోష్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ హై స్కూల్ లో కృష్ణాష్టమి సంబరాలు

-అలరించిన శ్రీకృష్ణ, రాధల వేషధారణలు

మంగపేట, ఆగస్టు 03( తెలంగాణ పత్రిక ):





మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని ఆదర్శ హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ముందస్తుగా ఎంతో ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణ మొత్తం కృష్ణనామ స్మరణతో మార్మోగింది. ఈ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుడు, మరియు రాధ వేషధారణలలో కనిపించారు. తమ చిన్ని చిన్ని కృష్ణులను, రాధలను చూసి ఉపాధ్యాయులు మరియు తోటి విద్యార్థులు ఎంతో ముగ్ధులయ్యారు. వేదికపై ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ విగ్రహం ముందు నిలబడిన ఈ బాల కృష్ణులు, రాధలు వారి ముగ్ధ మనోహరమైన రూపాలతో అందరినీ ఆకట్టుకున్నారు. వేడుకలను మరింత సంబరంగా చేయడానికి ఉపాధ్యాయులు విద్యార్థులకు కోలాటం, ఉట్టికొట్టడం వంటి ఆటలను నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా కోలాటం ఆడుతూ, ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఉట్టిని కొట్టడానికి ప్రయత్నించడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ప్రసంగిస్తూ, శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరించారు. భగవాన్ శ్రీకృష్ణుడి జీవితం మరియు బోధనలు నేటి యువతకు స్ఫూర్తినిస్తాయని చెప్పారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి అవగాహన పెరుగుతుందని తెలిపారు.

# ఆరు గ్యారెంటీల అమలుకు బీఆర్ఎస్ ధర్నా

-మల్లూరులో రాస్తారోకో.. భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

మంగపేట, సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక):





మంగపేట మండలం మల్లూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం--బూర్గంపాడు ప్రధాన రహదారిపై ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగరమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, వెయ్యి రోజులు గడిచినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా, ధాన్యానికి మద్దతు ధర, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు ఇస్తామన్న రూ.2,500, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, కళ్యాణలక్ష్మి--షాదీముబారక్ పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం హామీలను కూడా అమలు చేయాలని కోరారు. కార్యకర్తలు గంటకు పైగా రహదారిపై బైఠాయించడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి సిఐటియు డిమాండ్

-బొమ్మెన సురేష్,సిఐటియు జిల్లా కార్యదర్శి

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (తెలంగాణ పత్రిక)



మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. ప్రధానంగా అధిక లక్ష్యాలు విధించడం, వాటిని ప్రతివారం, ప్రతి నెలా అధిగమించాలని ఒత్తిడి చేయడం, ఒకేసారి ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేయాలని ఆదేశించడం వల్ల ఏఎన్ఎంలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. దీనివల్ల వారి ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని, కాబట్టి పని ఒత్తిడిని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎల్‌హెచ్‌వీ శిక్షణ ఇప్పించి పెండింగ్ ఇంక్రిమెంట్లు విడుదల చేయాలి రెగ్యులర్ ఏఎన్ఎంలకు ఎల్‌హెచ్‌వీ (ఎల్ హెచ్ వి) శిక్షణ పూర్తి కాలేదనే కారణంతో 12, 18 సంవత్సరాల స్పెషల్ ప్రమోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయకపోవడం వల్ల వారు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ ఖర్చుతో ఎల్‌హెచ్‌వీ శిక్షణ ఇప్పించాలని, శిక్షణ పూర్తయ్యే వరకు పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హత కలిగిన ఏఎన్ఎంలకు సూపర్‌వైజర్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 1,931 ఏపీహెచ్ఏ ఫిమేల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న అన్ని ఖాళీలను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నియామకాల్లో మిగిలిపోయిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంలందరికీ వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరారు. ఆభా లింకింగ్ విధానాన్ని తొలగించాలి ప్రతి పనికి ఆభా ( ఏ బి హెచ్ ఎ ) లింకింగ్ తప్పనిసరి చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు సేవలందించడంలో ఆటంకాలు కలుగుతున్నందున ఆభా లింకింగ్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలతో ప్రభుత్వం వెంటనే సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని చర్చించాలని అన్నారు. ఏఎన్ఎంల సమస్యలపై తగిన సూచనలు ప్రభుత్వానికి పంపించి వారి సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ తరఫున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, సెకండ్ ఏఎన్ఎం యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మీ, రాధా, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారువఅస

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి








-రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన
-ప్రకృతి వ్యవసాయం పంటలతో ప్రజలు అనారోగ్యలకు ధూరం
-పసిడి పంట ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివాని

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 03

రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి అని పసిడి పంట ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివాని అన్నారు. పసిడి పంట ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో చింతలమానేపల్లి మండలం లోని రణవెల్లి, తేకంగూడ, కోసిని, బూరేపల్లి, అంబగట్టువాడ, గంగాపూర్, కారెబెన్న గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రెండు రోజుల కార్యక్రమాల్లో మొత్తం 106 మంది రైతులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రస్తుతం రైతులు అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను రైతులకు వివరించడంతో పాటు, వాటిని తగ్గించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా వరి, పత్తి పంటల్లో సమగ్ర సస్యరక్షణ (ఞావీ) విధానాలు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాల కషాయాల తయారీ, వినియోగం, వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పంటలో అవలంబించాల్సిన ఞావీ పద్ధతులు, కషాయాలను ఎలా తయారు చేయాలి, ఎప్పుడు మరియు ఎలా వినియోగించాలి అనే అంశాలను వివరించారు. అదేవిధంగా వరి సాగులో ౼ాఔణ (ూశ్రీవతీఅఫ్వ ఔవ్ఱఅస్త్ర ఖఅఽ ణతీఎఱఅస్త్ర) పద్ధతిపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ విధానం ద్వారా నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, మంచి దిగుబడిని సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే యూరియా, ణూూ వంటి రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల ఆరోగ్యం, సారంపై కలిగే ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమాలను పసిడి పంట ఫౌండేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శివాని, ఫీల్డ్ కోఆర్డినేటర్ రాజన్న, ఫీల్డ్ స్టాఫ్ వెంకటి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు పంటలకు సంబంధించిన పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నరు. అందించారు.ప్రత్యేక అతిథిగా అగ్రోనమిస్ట్ సందీప్ ఏఈఓలు మీనా,జ్ఞానేశ్వర్లు రైతులకు పలు సూచనలు చేసారూ. సర్పంచ్ లు విట్టల్, మధునక్క మాజీ సర్పంచ్ లు సోమేష్, నానయ్య, తధిత రులూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై టేక్మాల్‌లో బీఆర్ఎస్ సమరభేరి

-420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
-రైతులకు యూరియా అందించడంలో ఇబ్బందులు
-తెలంగాణ రైతులకు టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 03

రైతు సదస్సులో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.. 420 హామీలు, 6 గ్యారంటీల అమలుకు డిమాండ్

టేక్మాల్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను నిరసిస్తూ టేక్మాల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సదస్సు ఏర్పాటు చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు.

**రైతులకు యూరియా అందించడంలో ఇబ్బందులు**

రైతు సదస్సులో ప్రధానంగా యూరియా సమస్యపై చర్చించారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యాప్ ద్వారా నమోదు చేసుకోవడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో సులభంగా యూరియా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. యూరియాను కేవలం యాప్ ద్వారా మాత్రమే పంపిణీ చేయకుండా, రైతులకు నేరుగా ఎరువుల దుకాణాల వద్ద అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి లేకుండా, గ్రామీణ ప్రాంతాల్లోనే సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

**హామీల అమలుపై నిలదీత**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలతో పాటు ప్రజలకు ఇచ్చిన ఇతర హామీలను కూడా అమలు చేయాలని, ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున మరింత బలంగా పోరాటాలు నిర్వహిస్తుందని నాయకులు హెచ్చరించారు.

**రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది**

రైతుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించడంతో పాటు, వ్యవసాయానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. టేక్మాల్ మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను





అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల్లో చర్చ జరగాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో గ్రామగ్రామాన ప్రజలను కలుస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రైతు సదస్సులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని రైతుల సమస్యలు, ప్రభుత్వ హామీల అమలు, యూరియా పంపిణీ తదితర అంశాలపై చర్చించారు.

# సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

మాడుగులపల్లి//నల్గొండ //సెప్టెంబర్ 3: (తెలంగాణ పత్రిక):-

ప్రకృతి వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఆత్మ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సేంద్రియ వ్యవసాయం పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆరురి నరేష్ మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.జగదీశ్ రెడ్డి వ్యవసాయ పరిశోధన కేంద్రం కంపసాగర్ సీనియర్ శాస్త్రవేత్త వి. శ్రీధర్ గారు , మండల వ్యవసాయ అధికారి ఎం.శివరాం కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యతను వివరించారు. రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా ప్రకృతి సిద్ధమైన వనరులను వినియోగించడం, జీవామృతం, కషాయాలు వంటి దేశీయ పద్ధతులను ఉపయోగించడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చానరు . సేంద్రియ వ్యవసాయంలో జీవామృతం వినియోగం, భూమి ఆరోగ్య పరిరక్షణ, తక్కువ పెట్టుబడితో సాగు, ఆరోగ్యకర ఆహార ఉత్పత్తుల సాధన



ముఖ్య లక్ష్యాలని వివరించారు. మిర్యాలగూడ సహాయ వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ పంట సర్వే (ఆన్లైన్ పంట వివరాల నమోదు) కార్యక్రమానికి రైతులందరు సహకరించాలని ఆయన కోరారు. అదేవిధంగా వానకాలం సీజన్ లో సన్న వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అందించే అదనపు ప్రోత్సాహకం క్వింటాలకు రూ 500 దరఖాస్తు గడవును ఈనెల 10వ తేది వరకు పొడిగించడం జరిగిందని కావున ప్రభుత్వం అధికారికంగా గుర్తించిన ఏడు రకాల సన్న వరి వంగడాలను సాగు చేసిన రైతులు బోనస్ పొందడం కోసం తాము విత్తనాలు కొనుగోలు చేసిన ఎరువుల దుకాణంలోనే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని. సొంతంగా సన్న వరి రకాలు సాగు చేసిన రైతులు వెంటనే తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నితిన్, పార్వతి, సంతోష రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

-తహాసీల్దార్ ను సన్మానించిన నంబూ ఐలెన్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 03

కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నంబు ఐలేన్ కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలపై తహసీల్దార్ ఇబ్రహీంతో చర్చించారు.గ్రామంలో భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ రికార్డుల సమస్యలు, పట్టాలు, ధరణి/భూ వివరాలకు సంబంధించిన అంశాలతో పాటు ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఇతర రెవెన్యూ సమస్యలను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నంబు ఐలేన్ విజ్ఞప్తి చేశారు.అనంతరం తహా సీల్దార్ ఇబ్రహీంను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నంబు ఐలేన్ ఘనంగా సన్మానించారు. ప్రజల సమస్యలను అధికారులు సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతుగంటి సుగుణమ్మ, ఉప సర్పంచ్ నంబూ ఇస్తారీ, స్థానిక నాయకులు జైపాల్ రెడ్డి, సంతోష్, రెవెన్యూ అధికారి అబ్దుల్ రవూఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 3:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం వాసవి నగర్‌లోని ఎస్ .వి మోడల్ హై స్కూల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను, ఆయన బోధించిన విలువలను తమ ప్రదర్శనల ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ వృత్తాంతాన్ని విద్యార్థులకు వివరించారు. నీతి, నిజాయితీ, ధర్మం ఎప్పటికైనా విజయం సాధిస్తాయని, ప్రతి విద్యార్థి వాటిని జీవితంలో తప్పక ఆచరించాలని సూచించారు. అనంతరం శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్లు కొట్టి ఉత్సాహంగా పాల్గొని, తమ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఓరుగంటి విశాలాక్ష్మి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక):





తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేయగా జగిత్యాల నియోజకవర్గంలోని తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో ఎర్పాటు చేయనున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం రోజున సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వసతి భోజనం క్రీడలు నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. 2500 మంది విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య హాస్టల్ భోజనం వంటి వసతి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించబోతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని పేర్కొన్నారు. అధికారులు సైట్ ఇంజనీర్ లతో మాట్లాడి క్రీడా మైదానం పాఠశాల బ్లాక్ వసతి గృహాలు నిర్మాణ స్థలాన్ని సంబంధిత మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ నారాయణ రెడ్డి సర్పంచ్లు బొలిశెట్టి గంగారెడ్డి కట్ట రాజేందర్ నాయకులు నక్కల రవీందర్ రెడ్డి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## మృతునీ కుటుంబానికి ఆర్థిక సహాయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 03

తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామశీలో భైరపాక లాలయ్య గుండెనొప్పితో మరణించడం జరిగింది. స్థానిక పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ పయ్యవుల రమేష్ యాదవ్ ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి 4 వేలు,మాజీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి 4 వేలు మొత్తం 8 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయవుల రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పబ్బతి వెంకటయ్య, సాకలి ఆంజనేయులు, మార్ల శ్రీనివాసులు, మాజీ వార్డ్ సభ్యుడు సోప్పరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి, సోప్పరి శేఖర్ మాజీ వార్డ్ మెంబర్ గొర్రె ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.సాకలి సత్తయ్య, ఢిల్లీ ఆంజనేయులు, సోప్పరి చిన్న జంగయ్య, గొర్రె కృష్ణయ్య, పబ్బతి స్వామి, బైరపాక భీమయ్య,మేకల శ్రీను, కావలి తిరుపతయ్య,ఢిల్లీ కాజా, మహేష్, బైరపాక ఆంజనేయులు, అనిల్, శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ నాయకుడు వడ్ల చింటూ మస్కూరి జంగిలి, ఇంకా తదితరులు తండ వాసులు ఉన్నారు.

## శ్రీవాసవి పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు



కామారెడ్డి ,సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ వాసవి పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు గొల్లభామ శ్రీకృష్ణుని వేషధారణతో పలు ప్రదర్శనలు నిర్వహించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బొమ్మల రవీందర్ బత్తిని రామచంద్రం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని నిరసిస్తూ ధర్నా

(తెలంగాణ పత్రిక) కొడంగల్:





కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై చేసిన దాడిని నిరసిస్తూ కోడంగల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘటనను ఖండిస్తూ నినాదాలు చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను పరిష్కరించుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కోడంగల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్ఐకి లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెదక్ టౌన్ పీఎస్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

-పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

-సీసీటీఎన్ఎస్‌లో కేసుల వివరాలను అప్‌డేట్ చేయాలి

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

మెదక్ మున్సిపాలిటీ (తెలంగాణ పత్రిక) 03 సెప్టెంబర్





మెదక్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సాంకేతిక వ్యవస్థల అమలు తీరును పరిశీలించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ నుంచి స్టేషన్‌కు సంబంధించిన పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కెమెరాల రికార్డింగ్, స్టేషన్ పరిసరాలపై నిఘా తదితర అంశాలపై ఇన్‌స్పెక్టర్ మహేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, వాటికి సంబంధించిన కేసుల వివరాలను ఆరా తీశారు. ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్, జీరో ఎఫ్ఐఆర్ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిబంధనల మేరకు స్వీకరించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా చూడాలన్నారు. కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను ఈ-సాక్ష్యలో నిబంధనల ప్రకారం నమోదు చేసి భద్రపరచాలని సూచించారు. దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్‌లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని ఆదేశించారు. పెండింగ్ రిపోర్టులను త్వరితగతిన పూర్తి చేసి, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తును వేగవంతం చేయాలని, కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట సీఐలు సందీప్‌రెడ్డి, మహేష్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో కన్నీళ్లు

-ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం

-రూ.15 వేల రైతుబంధు ఏమైంది?

-కేసీఆర్ పాలన కోసం రైతుల ఎదురుచూపులు

-యూరియా యాప్‌లో చేతికందని ఎరువు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3





కాంగ్రెస్ పాలనలో రైతులు కన్నీళ్లు కరుస్తున్నారు ఎద్దుఏడ్చిన ఎవుసం-రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ, సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఈ సందర్భంగా వెంకటస్వామిగౌడ్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు దాదాపు వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఎంతో చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతి కల్పించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేశారని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేన న్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుబంధు కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ఒకవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు టికెట్ ధరలు పెంచారని, బస్సుల సంఖ్య తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని విమర్శించారు. రైతుల కష్టాలను చూసి కేసీఆర్ గుండె తల్లడిల్లుతోందన్నారు.కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని యూరియా పంపిణీలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన కార్యక్రమాలు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, సాగు నీరు రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారుల నోటీసులను లెక్కచేయని అక్రమార్కులు: ఎవరి అండదండలతో ఈ నిర్మాణం





కొత్తగూడెం: సెప్టెంబర్ 03 తెలంగాణ పత్రిక

చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామీణ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భారీ వాణిజ్య సముదాయం నిర్మాణం వివాదాస్పదంగా మారింది. 1/70 చట్టాన్ని, సింగరేణి డోప్ ను, చెరువు నీటి మట్టపు నిబంధనలను బొందపెడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఈ అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ వ్యవహారంపై గ్రామీణ పంచాయతీ కార్యదర్శి ఇప్పటికే నాలుగైదు సార్లు నోటీసులు ఇచ్చినా, ఎస్పీ, డీఎస్పీ, ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసినా నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. నోటీసులను ఏమాత్రం లెక్కచేయకుండా, పునాదిలో మోకాలు లోతు నీరు ఉన్నప్పటికీ పై అంతస్తుల నిర్మాణాన్ని యథేచ్ఛగా కొనసాగించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

**ఎవరి అభయం ఉందనే అనుమానాలు?**

అధికారుల హెచ్చరికలను, నోటీసులను బేఖాతరు చేస్తూ నిర్మాణం కొనసాగిస్తుండడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ఇంత బహిరంగంగా చట్టాలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేస్తుంటే అధికారులకైనా, ప్రజాప్రతినిధులకైనా పట్టదా?” అని ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కులకు ఏ రాజకీయ నాయకుల లేదా ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**విచారణకు సన్నాహాలు:**

ఈ అక్రమ నిర్మాణంపై దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారిణి (డిపిఓ) అనుష ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై త్వరలోనే మండల పంచాయతీ అభివృద్ధి అధికారి, రాబడి అధికారి, నీటి పారుదల మరియు గిరిజన సంక్షేమ అధికారులతో సంయుక్త విచారణకు ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ప్రజల ఆగ్రహం పెల్లుబుకుతున్న నేపథ్యంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మిర్యాలగూడ లో కేటీఆర్ రైతు మహా ధర్నాకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ







**-10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ప్రజలకు వివరిస్తూ 1000రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన సంక్షేమాన్ని చాటుతూ ప్లేకార్డులతో నిరసన**

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 3:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ నిర్వహిస్తున్న రైతు మహా ధర్నాకు వ్యతిరేకంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నినాదాలు చేశారు. అదే సమయంలో గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో చోటుచేసుకున్న అవినీతి, రైతుల పట్ల నిర్లక్ష్యం, వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల టి బిఆర్ఎస్ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా, రైతులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైన కేటీఆర్ ఇప్పుడు రైతుల సమస్యలపై మహా ధర్నా అంటూ రాజకీయ నాటకాలకు తెరలేపడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తోందని తెలిపారు. రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గత పాలనలో రైతులకు జరిగిన అన్యాయాలను ప్రజలు మరచిపోలేదని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతుల కోసం ఏమి చేశారో కేటీఆర్ ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత విస్తృతంగా వివరించి, బూటకపు రాజకీయాలను ప్రజల్లో ఎండగడతామని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ నిరసన ర్యాలీలో నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువత, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం"

(తెలంగాణ పత్రిక) కొడంగల్:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ కోస్గిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసింది

**- సర్కారు మెడలు వంచి హామీలు అమలు చేయిస్తాం**

**-మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ , ఉమ్మడి జిల్లాల ఇన్చార్జ్ విజి గౌడ్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 03 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



6 ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా తో ప్రజలను వంచిందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బీ ఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ వీజీగౌడ్ లు విమర్శించారు. వెయ్యి రోజుల దగపై పార్టీ ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెన్షన్లు ఉద్యోగాలు సాగునీటి రంగం కరెంటు నిరుద్యోగం యూరియా యాప్ ఇలా ప్రతి రంగంలో ప్రజలకు పెడుతున్న ఇబ్బందులను మోసాలను ఎండగట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల ప్రజలను బూరిడీ కొట్టించే, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత వాగ్దానాలు మరిచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతులకు ఆగస్టు నుండి ప్రమాద బీమా ఇన్సూరెన్స్ రెన్యువల్ చేయలేని చేతకాని ప్రభుత్వం అని, ప్రజలను, రైతులను మోసపూరిత మాటల హామీలను ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చే ఎన్నికలలో షిత్తుగా ఓడించడానికి, బీ ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలదీస్తూ పార్టీ ఆదేశాల మేరకు రోజుకో నిరసనను అనుసరించి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు ముజీబ్ తో పాటు కౌన్సిలర్, గరిగంటి లక్ష్మీనారాయణ, ప్రభాకర్ యాదవ్ , ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, సీనియర్ నాయకులు నల్లవెల్లి అశోక్, గాంద్ర మధుసూదన్ రావు,కుంచాల శేఖర్, కోడిపాక తిరుపతి గౌడ్, శ్రీనివాసరావు, కనిగంటి శారద నాగరాజ్, పాలకుర్తి శేఖర్, బో రెడ్డి నాగరాజు రెడ్డి, బుర్రి రవి, శ్రీకాంత్ , బొబ్బసాని శంకర్ ,కుంభాల రవి, మన్సూర్,జెర్రీ నర్సింలు,మామిళ్ల లక్ష్మణ్, గిరిగంటి లక్ష్మణ్,స్వప్న, పిట్ల వేణు. కృష్ణాజిరావు, మాసుల లక్ష్మీనారాయణ, పార్టీ ప్రతినిధి బలవంతరావు మాచారెడ్డి దోమకొండ బీబీపేట రాజంపేట కామారెడ్డి భిక్కనూర్ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటి కూల్చివేతపై భగ్గుమన్న ఆందోళన.. న్యాయం చేయాలని డిమాండ్

(తెలంగాణ పత్రిక) :



మండలంలోని వాడిచర్ల ఊరేచెరువు తండాలో ఫారెస్ట్ అధికారులు, పోలీసులు కలిసి ఇల్లు కూల్చివేసిన ఘటనపై సీపీఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా సీపీఎం, రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, సమాచారం లేకుండానే ఇల్లు కూల్చివేయడం అన్యాయమని ఆరోపించారు. నిరుపేద కుటుంబం ఎంతోకాలంగా కష్టపడి సంపాదించిన డబ్బుతో సుమారు రూ.20 లక్షలు ఖర్చు చేసి నిర్మించుకున్న ఇంటిని కూల్చివేయడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిందని తెలిపారు. ఇంటి కూల్చివేతకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఘటనలో పోలీసుల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధ్యుడైన ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు జరిగిన నష్టానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల విషయంలో అధికారులు నిబంధనలు పాటించాలని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా

# భూ వివాదంపై అధికారులకు ఫిర్యాదు.. రక్షణ కల్పించాలని బాధితుడి విజ్ఞప్తి

(తెలంగాణ పత్రిక) బొంరాస్ పేట్ :



భూ వివాదానికి సంబంధించి తనకు, తన కుటుంబ సభ్యులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బొంరాస్ పేట్ గ్రామానికి చెందిన ఉప్పరి జగదీష్ తెలిపారు. తమ వంశపారంపర్య భూమికి సంబంధించిన సమస్యపై ఇప్పటికే న్యాయస్థానంలో కేసు కొనసాగుతోందని పేర్కొన్నారు. తమ భూమి సర్వే నంబర్లకు సంబంధించి వివాదం నెలకొన్నట్లు జగదీష్ తెలిపారు. గ్రామపంచాయతీ నిర్మాణానికి తమ భూమిని ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు. ఈ విషయమై సంబంధిత రెవెన్యూ అధికారులను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. భూ వివాదం నేపథ్యంలో తనను, తన అన్నదమ్ములను కొందరు బెదిరిస్తున్నారని జగదీష్ ఆరోపించారు. దీంతో తమ కుటుంబానికి భద్రత కల్పించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. భూమికి సంబంధించిన కేసు న్యాయస్థానంలో కొనసాగుతున్నందున, న్యాయస్థానం తుది నిర్ణయం వెలువడే వరకు సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం వ్యవహరించాలని జగదీష్ కోరారు. తనకు న్యాయం జరిగేలా అధికారులు సమస్యను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. జగదీష్ చేసిన ఆరోపణలపై సంబంధిత సర్పంచ్, అధికారులు లేదా ఇతరుల వివరణ అందాల్సి ఉంది. పూర్తి వివరాలు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

## కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బిఆర్ఎస్ దోమకొండ మండల కేంద్రంలో పోరుబాట

కామారెడ్డి, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో వ్యవసాయం, నీటి పారుదల రంగం,యూరియా,రైతుబంధు, రైతుభీమా పథకాల అమలుకై,రైతు సదస్సు కార్యక్రమంలో భాగంగా దోమకొండ మండల కేంద్రంలో, తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం(బేసిక్ )నుండి దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ గా వచ్చి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విధ్వంసం పై రైతు సదస్సు �a యూరియా పై చర్చ కార్యక్రమంలో మాజీ విప్ గంప గోవర్ధన్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ 1000 రోజుల విఫల పాలనలో రైతులు పడుతున్న ఇబ్బందులను, గత ప్రభుత్వంలో రైతును రాజు చేసిన కెసిఆర్ ని విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించడం జరిగింది.ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ ప్రజా సంక్షేమానికై టిఆర్ఎస్పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

## శ్రీ పబ్బాతి ఆంజనేయస్వామికి భక్తుడి విరాళం

**-తల్లి పేరు మీద లక్ష రూపాయలు అందజేత.**






తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)సెప్టెంబర్ 03

ఉరుకొండ మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన ఊరుకొండపేట శ్రీ పబ్బాతి ఆంజనేయస్వామి దేవస్థాన అభివృద్ధికి భక్తుడు తన ఔదార్యాన్ని చాటుకున్నారు.చారగొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన సందడి రాజేష్ రెడ్డి తన తల్లి సందడి అరుణా రెడ్డి పేరు మీద దేవాలయంలో జరుగుతున్న రేకుల షెడ్డు నిర్మాణం కోసం గురువారం ఒక లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు.విరాళాన్ని అందజేసిన రాజేష్ రెడ్డిని ఆలయ చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి, ఆలయ ఈవో సత్యచంద్రా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తుల సహకారంతో రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**-కార్మిక రవాణా శాఖ మంత్రులు చర్చలు జరపాలి: బి ఎం ఎస్**



వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్. 03.. తెలంగాణ పత్రిక

ఆటో కార్మికులకు తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయాలని కార్మిక రవాణా శాఖ మంత్రులు జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరపాలని భారతీయ మజ్దూర్ సంఘు ( బిఎంఎస్) నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ అధికారులు ఆగస్టు 27న రవాణా మంత్రి సమక్షంలో జేఏసీ ప్రతినిధులతో చర్చలు జరిపి సెప్టెంబర్ 1న కార్మిక శాఖ మంత్రితో కలిసి సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినప్పటికీ సెప్టెంబర్ 1 న వచ్చి వెళ్లిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జేఏసీ నాయకులతో సమావేశం నిర్వహించ లేదని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో సమావేశానికి పిలుస్తామని చెబుతూ కాలయాపన చేయ డాన్ని నిరసిస్తూ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో గురువారం వెంకటా పురం మండల పరిధిలో ని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సంక్షేమ బోర్డు జీవో విడుదల చేయాలని. జేఏసీతో మంత్రులు చర్చలు జరపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్. ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మదూకూరు అనిల్ కుమార్. ప్రధాన కార్యదర్శి. లక్ష్మీపతి. కోశాధికారి. బొల్లి కొండ. దేవేందర్. కమిటీ సభ్యులు చిట్యాల శీను. జనగామ మోహన్ బాబు. దిలీపు. కో మ్మనపల్లి రాజు. సత్యనారాయణ. కొడాలి సత్యం. ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## “నీటి ప్రతి చుక్కను కాపాడితేనే భవిష్యత్‌కు భరోసా”



(తెలంగాణ పత్రిక) బొంరాస్ పేట్:

జల సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు నీటి వనరుల పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు మెట్లకుంట గ్రామంలో జల మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో లభించే నీటిని వృథా కాకుండా నిల్వ చేసుకోవడంతో పాటు భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడేలా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి వనరులను నిర్లక్ష్యం చేయకుండా చెరువులు, కుంటలు, ఇతర జల వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగిస్తే నీటి కొరతను కొంతవరకు నివారించవచ్చని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా జల సంరక్షణలో భాగస్వాములు కావాలని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉమాదేవితో పాటు గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. జల సంరక్షణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావడంతో పాటు గ్రామంలో నీటి వనరులను పరిరక్షించేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## గులాబీ శ్రేణుల ర్యాలీలు, ధర్నాలు

-రేకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 3 ( తెలంగాణ పత్రిక )

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం పూరించింది. తెలంగాణభవన్‌లో పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు ప్రభుత్వ పాలనపై చార్జ్‌షీట్ విడుదల చేసి.. రేవంత్ పాలనలో ఒక్కో రంగం ఎలా పతనమైందో వివరించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్ది కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యిలా కాంగ్రెస్ చేతిలో పెడితే అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసిందని తీవ్ర విమర్శలు చేశారు. మరోవైపు పార్టీ పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించాయి. 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలుపై నిలదీశాయి.అనంతరం ఎమ్మెల్యే గంగులకమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎంపై ఆగ్రహం వ్యక్తంచేశారు . రేవంత్ అంటేనే మోసం, ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు విస్మరించారని మండిపడింది. పింఛన్ల పెంపు ఏమైందని, కొత్త పింఛన్లు ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేసీఆర్ పాలనలో పేదలకు ఎంతో మేలు జరిగింది, ఇప్పు డు ఆ పరిస్థితులు లేవంది. మళ్లీ కేసీఆర్ సీఎం అయితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నదని తెలిపారు.

## 42 కిలోమీటర్ల మారథాన్‌లో సత్తా చాటిన లక్ష్మీనారాయణ

-గంప గోవర్ధన్ ఘన సన్మానం



కామారెడ్డి; సెప్టెంబర్ 3 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాద్‌లో నిర్వహించిన 42 కిలోమీటర్ల ఎన్ఎండీసీ మారథాన్‌లో కామారెడ్డి జిల్లా తరఫున పాల్గొని పతకం సాధించిన కామారెడ్డికి చెందిన 46వ వార్డు కౌన్సిలర్ గెరిగంటి లక్ష్మీనారాయణను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. దోమకొండ మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సదస్సు సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు గంప గోవర్ధన్, కామారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎంకే ముజీబొద్దీన్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వి. గంగాధర్‌గౌడ్ కలిసి లక్ష్మీనారాయణను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 42 కిలోమీటర్ల వంటి సుదీర్ఘ మారథాన్‌లో పాల్గొని కామారెడ్డి జిల్లా పేరు నిలబెట్టడం అభినందనీయమన్నారు. క్రీడలతో పాటు సామాజిక కార్యక్రమాల్లోనూ యువత చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.మారథాన్‌లో పతకం సాధించడం పట్ల లక్ష్మీనారాయణకు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# నేడే కృష్ణ అష్టమి, కృష్ణ జయంతి

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,సెప్టెంబర్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రధనిది)



శ్రావణమాసంలోఅర్థరాత్రిపన్నెండుగంటలకి ఆకాశం మబ్బులు పట్టి వర్షం పడు తుంటే శ్రీకృష్ణ భగవానుని ఆవిర్భావం జరిగింది. ఆకాశం అంతా మబ్బులు పట్టి ఉన్నది. కంసుడుగాఢనిద్రలోఉన్నాడు. భటులను పెట్టాడు. తలుపు లుదగ్గ రికి వేసి వాటికి ఇనుప గొలుసులువేసాడు.వాటిలోమేకులుదింపాడు.తాళములు వేసాడు. తాళం చెవులు బొడ్డు లోపెట్టుకున్నాడు. వసుదేవుడు ఏమ యినాచేస్తాడేమోననే అనుమానంతో వసుదేవుని కాళ్ళకు చేతులకు ఇనుప సంకెళ్ళు వేశాడు. ఆనాడు దేవకీ ప్రసవ సమయమందు సహాయం చేసిన వారు లేరు. ఆతల్లి అంత బాధపడింది. అటువంటి స్థితిలో అర్థరాత్రి పన్నెండుగంటలవేళయింది.మహానుభావుడు శ్రీమన్నారా యణుడు ఆవిర్భవించాడు. నాలుగు బాహువులతో, నల్లటి మబ్బు వంటి కాంతితో, పట్టు పీతాంబరము కట్టుకుని, శంఖ చక్ర గదా పద్మములను పట్టుకొన్నవాడై,మహానుభావుడు వజ్ర వైడూర్యములు పొద గబడిన కిరీటముతో, నల్లటి కుంతలములతో, చెవులకు పెట్టుకొనబడినకర్ణాభరణ ములకాంతిగండస్థలములయందు ప్రకాశిస్తూఉండగా, మెడ లో కౌస్తుభమనే రత్నమును ధ రించి, శ్రీవత్సమనే పుట్టు మ చ్చతో, సమ స్త లోకములు కొలిచే పాదపద్మము ల తో, చంటిపిల్లవాడిగావసుదేవునికి దర్శనం ఇచ్చాడు. పిల్లవానిని చూసిసంకెళ్ళలోఉన్నవసుదేవు డు పొంగి పోయాడు. అన్ని లోకములను కాపా డేవాడు ఈవేళ నాకు కొడుకుగా పుట్టా డు.మామూలుగా కొడుకు పుడితే నే గోదానం, వస్త్రదా నం, హిరణ్యదానం చేస్తారు. నాకు శ్రీమన్నారాయణుడు కొడుకుగా పుట్టాడు. నేను ఎన్ని దానా లు చెయ్యాలి. కొడుకు పుట్టినప్పుడు సచేల స్నానంచేయాలి.నేనుచెయ్యడా నికి కూడా లేదు. ‘కృష్’ అనగా నిరతి శయ ఆనందరూ పుడు. ఆ కృష్ణ దర్శ నంతో కలిగిన ఆనందములో ఆయన స్నానం చేసాడు. ఒక్కసారినీళ్ళుముట్టు కున్నాడు. మానసికముగా పదివేలమం ది బ్రాహ్మణులకు పదివేల గోవు లను దానం చేశాడు. ‘నేను కారాగారము నుండి బయట కు వచ్చిన తరువాత తీర్చు కుంటాను’ అనుకుని పిల్లవా డుగా ఉన్న స్వామిని చూసి దేవకీ వసుదేవు లు నమస్క రించారు. కృష్ణ పరమాత్మ దేవకీ వసుదేవుల వంక చూసి నవ్వు తూ ‘భయపడకండి. అసలు నేను ఇలా ఎందుకు జన్మించానో రహస్యం చెపు తాను వినండి. స్వాయంభువ మన్వంత రంలో మీరిద్దరూ దేవకీ వసుదేవులు ఒక ప్రజా పతి, ప్రజాపతి భార్య. నీ పేరు సుతపుడు. ఆమె పేరు పృశ్ని. మీరిద్ద రూ ఆకులు అలములు తింటూ పన్నెం డు వేల దివ్య సంవత్సరములు నా గురించి తపస్సు చేశారు. నేను ప్రత్య క్షం అయి ‘ఏమి కావాలి?’ అని అడిగాను. మీకు పుత్రుని మీద వ్యామోహం ఉండి పోయింది. ‘నీలాంటి కొడుకు కావాలి’ అన్నారు. నాలాంటి కొడుకు నేను తప్ప ఇంకొకడు లేదు. మీరు అంత కష్టపడి తపస్సు చేసినందుకు మీరు ఒకమారు అడిగితే నేను మూడుమార్లు పుట్టాను. ఒకసారి నేను పృ శ్నికి పృశ్నిగర్భుడుగా, రెండవ మారు అదితి కశ్యపులుగా ఉన్న ప్పుడు వామనమూర్తిగా ఇప్పుడు కృష్ణ భగవానుడిగా పుట్టాను. ఈ అవతా రం లో ఒక గొప్పతనం ఉన్నది. అంత రార్థంతెలిసినాతెలియక పోయినా నా కథ విని, నన్ను స్మరి స్తూ, నన్ను గురించి చెప్పు కుంటూమోక్షమునుపొం-దండిఅన్నాడు. ఈ మాటలు చెప్పిన తర్వాత ఒక రహస్యం చెప్పా డు. ఈ విషయము లు వసు దేవునకుఅంతరమునందు ద్యోతకం అయ్యాయి. పర మాత్మ ఈ విషయమును బాహ్యమునందు చెప్పలేదు. ‘ఇదే సమయమునందు యమునానదికి ఆవలి ఒడ్డున ఉన్న నందవ్రజంలో నా శక్తి స్వరూపమయినయోగమాయ యశోదాదేవి గర్భ మునందు ఆడపిల్లగా జన్మించి ంది. నీవు నన్ను తీసుకువెళ్ళి ఆ యశో దాదేవి పక్కన పడుకోబెట్టి మరల అక్కడ నుంచి ఆడపిల్లను తెచ్చి దేవకి ప్రక్కన పడుకోబెట్టు’అన్నాడు.వెంటనే వసు దేవుని కాళ్ళు, చేతులకు ఉన్నసంకెళ్ళుఊడిపోయాయి. ఈ పిల్లవాడిని తీసి గుండెల మీద పెట్టుకున్నాడు. చాలా మంది తలమీదపెట్టుకున్నారు అంటారు. పోతనగారి భాగ వతంలో అలా లేదు. గుండెల మీద పెట్టుకున్నాడనేఉన్న-ది. ద్వారం దగ్గరకు వెళ్ళాడు. ద్వారమునకు ఉన్న ఇనుప గొలుసులు, తాళములు, మేకులు అన్నీ ఊడిపో యాయి. కంసుడితో సహా అందరూ గుర్రుపెట్టి నిద్రపోతు న్నారు. ఒక్కొక్క ద్వారం దాటుతున్నాడు. వెనక పడ గలు పట్టి ఆయన మీద నీడపట్టి శేషు డు వస్తున్నాడు. బయటకు వచ్చాడు ఆకాశం అంతా నల్లటి మబ్బుపట్టి ఉన్నది. గాఢాంధకారము. శ్రావణ మా సం, వర్షం పడుతోంది. శేషుడు పడగలు పట్టి ఆచ్ఛాదించాడు. విపరీతమ యిన వేగంతో ప్రవహిసస్తున్న యమునా నది దగ్గరికి వెళ్ళా డు. వసుదేవుడు పరమా త్మను గుండెలమీద పెట్టుకుని యమునవంకచూశాడు. కృష్ణభగవానుని గుం డెలమీద పెట్టుకున్న వసుదేవుని చూ డగానేఆనాడురామచంద్రమూర్తికి చోటు యిచ్చిన సముద్ర ములా యము న చోటిచ్చింది. అందులోంచి వసు దేవుడు వెళ్ళిపోయి కృష్ణ పరమాత్మను పడుకోబెట్టాడు. అక్కడ ఆడపిల్ల పుట్టినా ఎవరికీ తెలియదు. అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఆ పిల్లను ఎత్తుకుని మళ్ళీ తిరిగివచ్చి అంతఃపురంలోకప్రవేశించాడు. ద్వారములుమూసుకున్నాయిఇనుప సంకెళ్ళు పడిపోయా యి. వసుదేవుడు ఆ ఆడపి ల్లను దేవకీదేవి ప్రక్కన పడుకో బెట్టాడు. వసుదేవుడు కృష్ణప రమాత్మను గుండెలమీద ధరించాడు. అనగా వసు దే వుడు లోపల ఉన్నఆత్మస్వరూ పమును తెలుసుకు న్నాడు. ఆయన హృదయగ్రంథి విడిపోయింది. అందుకే ఆడపిల్లను వదలమని వసుదేవుడు ఏడవడు దేవకి ఏడుస్తుంది. ఇంకావిష్ణుమాయ దేవకియందు ఉన్నది. తల్లి కాబట్టి ఉండాలి లేకపోతే కంసునికి అనుమానం వస్తుంది.ఈ ఆడపిల్ల ఏడ్చింది. అక్కడ వున్న వాళ్ళందరూ లేచారు. పిల్ల పుట్టిందని అనుకున్నారు. ముందుగా తాళం కప్పలమీద రాజముద్ర ఉన్నదీ లేనిదీ చూశారు. రాజముద్ర ఉన్నది. లోపలి వాళ్ళు ఎక్కడికీ వెళ్ళలేదు. వసుదేవుడు అలా కూర్చుని ఉన్నాడు. భటులు పిల్ల ఏడుపు విని కంసుని వద్దకు పరుగెత్తుకు వెళ్ళి విషయం చెప్పారు. చెప్పగానే నిద్రపో తున్న వాడు పరుగెత్తుకుంటూ చెరసాలకు వచ్చి తాళములు తీశాడు. ఆడపిల్ల ఏడుస్తుంటే దేవకీ దేవిని విష్ణుమాయ కప్పేసింది. ఆ ఆడపిల్లే తనపిల్లే,తానేరక్షించుకోవాలని అనుకుని అన్నగారికి కనప డకుండా ఆ పిల్లను పమిటలో పెట్టుకున్నది. ‘అన్నయ్యా! ఇది చంపివేయడానికి మేనల్లుడు కాదు మేనకోడలు. నన్ను నమ్ము ఆరుగురిని చంపేశావు. ఏడవది గర్భస్రావము అయింది ఇది ఆడపిల్ల. ఇంటికి ఆడపడుచు నీకు కోడలు. నువ్వు మన్నన చేయాలి. పసిపిల్లయిన దానిని చంపాడన్న అపఖ్యాతిని నువ్వు కట్టుకోవద్దు. ఈ పిల్లనయినా బ్రతకనివ్వు. చంపవద్దు ’ అని ఏడుస్తూ వేడుకున్నది. కంసుడు మహోగ్రంగా సోదరిని నిందించి పసిపిల్ల రెండు కాళ్ళు పట్టుకు లాగేసి గిరగిర త్రిప్పి బండకు వేసి కొట్టాడు. ఈ పిల్ల బండకు తగలడం మాని ఆకాశంలోకి వెళ్ళిపోయి దివ్యమైన రథమునందు ఆరూఢయై కూర్చుంది. అటునుంచి విమానములలో దేవతలందరూ వచ్చి నిలబడ్డారు. శ్రీమన్నారాయణుడు ఆమెకు వరం ఇచ్చాడు. ‘నిన్ను దుర్గ, భద్రకాళి, విజయ, వైష్ణవి, కుముద, చండిక, కృష్ణ, మాధవి, కన్యక, మాయ, నారాయణి, ఈశాన, శారద, అంబిక అనే పదునాలుగు నామములతో పిలుస్తారు. భాగవతాంతర్గతంగా ఎవరైతే ఈ నామములు వింటున్న వాళ్ళందరినీ దేశంలో ఎక్కడెక్కడ వున్నా నీవు రక్ష చేస్తావు’ అన్నాడు. ఆ తల్లి ఆకాశంలో నిలబడింది. దేవతలు, యక్షులు, గంధర్వులు, కిన్నరులు, కింపురుషులు వచ్చి పాటలు పాడుతూ తల్లికి అగరుధూపములు సమర్పిస్తున్నారు. నైవేద్యములు సమర్పిస్తున్నారు. ఆ తల్లి అవన్నీ తీసుకుని క్రింద ఉన్న కంసుని చూసి ‘ఓరీ దుర్మార్గుడా! పిల్లలందరినీ రాళ్ళకు వేసి కొట్టి చంపావు. నన్ను కూడా కొట్టాలని ప్రయత్నం చేశావు. నాతోపాటు పుట్టి నిన్ను చంపేవారు వేరొక చోట పెరుగుతున్నాడు. నీవు చనిపోవడం ఖాయం’ అని చెప్పి దేవతలు సేవిస్తుండగా తల్లి వెళ్ళిపోయింది. వెంటనే కంసుడు పరుగెత్తుకుంటూ దేవకీ వసుదేవుల వద్దకు వచ్చి ఇంటికి వెళ్ళి మీరిద్దరూ సంతోషంగా ఉండమని చెప్పి వాళ్ళను పంపించి వేశాడు. అవతల నందవ్రజంలో ఆశ్చర్యకరమయిన సంఘటన జరిగింది. కృష్ణపరమాత్మ అక్కడ ఆవిర్భవించి ఉన్నారు. పిల్లవాడేమీ ఏడవలేదు. యశోద పొంగిపోయింది. నంద వ్రజం భగవద్భక్తులతోనూ, గోవులతోను నిండి ఉంటుంది. గోపకాంతలు మహా సంతోష పడిపోతు చూచివద్దామని యశోద గృహమునకు వెళ్ళారు. బయటకు వచ్చి ఒకళ్ళతో ఒకళ్ళు చెప్పుకుంటున్నారు ‘అబ్బ పిల్లవాడు ఎంత బాగున్నాడే!’ అని పరవశించిపోతున్నారు. బయట నందప్రభువు పొంగిపోతున్నాడు. బ్రాహ్మణులను పిలిపించి గోవులను దానం ఇచ్చాడు. గొప్ప గొప్ప మేలిమి వస్త్రములు దానం ఇచ్చాడు. పిల్లవాని జాతకము చూసి ఎలా ఉంటాడో చెప్పవలసింది అని వారిని అడిగాడు. ఆ పిల్లవాని జాతకం చూసి ‘లేక లేక పుట్టిన నీ కుమారుడు గొప్ప లక్ష్మీ సంపన్నుడవుతాడు లక్ష్మీదేవి వీనిదే. ఎటువంటి వీరులనయినా ఓడిస్తాడు. గొప్ప దీర్ఘాయుర్దాయమును పొందుతాడని చెప్పారు. పిదప ఆ బ్రాహ్మణులందరూ ఆశీర్వచనం చేశారు. అక్కడకు వచ్చిన వాళ్ళలో వృద్ధ స్త్రీలను పిలిచి కృష్ణ పరమాత్మకు నీళ్ళు పోయమని అడిగారు. లోకములన్నింటిని ప్రళయం చేసేయ్యాలనుకున్నప్పుడు నీళ్ళలో ముంచేసి తాను మాత్రం ఒక మర్రి ఆకుమీద ఏమీ తెలియనివాడిలా బొటనవ్రేలు నోట్లో పెట్టుకుని చీకుతూ పడుకునే వటపత్రశాయి ఏమీ తెలియని వాడిలా ఈ వృద్ధ గోపకాంతల తొడల మీద పడుకొని నీళ్ళు పోయించుకొని ఉక్కిరిబిక్కిరి అయిపోయినట్లు పడుకున్నాడు దొంగకృష్ణుడు. ఆఖరుకి ఆ పిల్లవాడిని తీసుకువెళ్ళి ఓ ఉయ్యాలలో పడుకోపెట్టారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

**-ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**

**కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3.**

నసురుల్లాబాద్ మండలంలోని కాంశేట్ పల్లి గ్రామంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై, ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ...స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత



పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని



ఆకాంక్షించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నసురుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలంలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవం

**-కేశవపట్నం అంబేద్కర్ కూడలి జనసంద్రంగా మారిన వేళ**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3:**

శంకరపట్నం: ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, బండారి తిరుపతి గారి ఆధ్వర్యంలో కేశవపట్నం అంబేద్కర్ కూడలి వద్ద భారీ ర్యాలీ, ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కేశవపట్నం అంబేద్కర్ కూడలి జనసంద్రంగా మారింది. డీజే పాటలు, ఉత్సాహభరితమైన నృత్యాలు, బాణాసంచా, స్వీట్లు పంపిణీతో కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. "కాంగ్రెస్ పార్టీ జిందాబాద్... ప్రజా పాలన జిందాబాద్... సీఎం రేవంత్ రెడ్డి జిందాబాద్" అంటూ కార్యకర్తలు, అభిమానులు చేసిన నినాదాలతో కేశవపట్నం మార్మోగింది.

**ముఖ్య అతిథిగా బత్తిని శ్రీనివాస్ గౌడ్**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు -- జ్రూజజ సభ్యులు, శంకరపట్నం మండల మాజీ గ్రూజ హాజరై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం రైతులు, పేదలు, మహిళలు, యువత, విద్యార్థులు, అర్హులైన కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు.

**రైతుకు అండగా కాంగ్రెస్ ప్రజా పాలన**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు కార్యక్రమాలు చేపట్టిందని నాయకులు పేర్కొన్నారు.

రైతు రుణమాఫీ -- రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల భారాన్ని తగ్గించే దిశగా చర్యలు.

రైతు భరోసా -- రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తూ సాగు ఖర్చుల్లో అండగా నిలిచే కార్యక్రమం.

సన్న వడ్లకు ?500 బోనస్ -- సన్న రకం వరి సాగు చేసే రైతులకు అదనపు ప్రోత్సాహం, ఆదాయం అందించే చర్య.

పంటల కొనుగోలు, మద్దతు చర్యలు, వ్యవసాయ రంగ అభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం



ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

పేద కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట

ఇందిరమ్మ ఇళ్లు -- సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాల ఇంటి కలను సాకారం చేసే దిశగా చర్యలు. సన్న బియ్యం -- పేద కుటుంబాలు, విద్యార్థులకు నాణ్యమైన బియ్యం అందించే కార్యక్రమం. మహాలక్ష్మి -- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించే చర్య.

గృహజ్యోతి -- అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.

500కే గ్యాస్ సిలిండర్ -- అర్హులైన కుటుంబాలకు వంటగ్యాస్ ఖర్చుల భారాన్ని తగ్గించే చర్య.

రేషన్ కార్డులు -- అర్హులైన కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు.

**మహిళలు -- యువత -- విద్యార్థులకు ప్రాధాన్యత**

మహిళా సంక్షేమం, స్వయం ఉపాధి, యువతకు ఉద్యోగాలు మరియు నైపుణ్యాభివృద్ధి, విద్యార్థులకు విద్యా-సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, గ్రామీణాభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అంశాలకు ప్రజా పాలన ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు తెలిపారు.

**దద్దరిల్లిన కేశవపట్నం**

ఈ కార్యక్రమంలో జ్రూజూ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, పార్టీ కమిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఇతర అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ప్రజా పాలన 1000 రోజుల విజయోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

రైతు రుణమాఫీ -- రైతు భరోసా -- సన్న వడ్లకు ?500 బోనస్

పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

సన్న బియ్యం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

గృహజ్యోతి -- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**500కే గ్యాస్ సిలిండర్**

ప్రజల సంక్షేమం -- రైతుల అభివృద్ధి -- మహిళల సాధికారత -- యువతకు అవకాశాలు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.

1000 రోజుల ప్రజా పాలన... ప్రజల సంక్షేమానికి నిదర్శనం!

ప్రజల కోసం ప్రజల ప్రభుత్వం -- కాంగ్రెస్ ప్రజా పాలన!

**జై కాంగ్రెస్! జై తెలంగాణ!**

రైతు నుంచి పేద కుటుంబం వరకు...

మహిళ నుంచి ప్రతి అర్హుడి వరకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యం.

ప్రజా పాలన -- ప్రజల సంక్షేమం -- రైతు భరోసా -- తెలంగాణ అభివృద్ధి

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరికీ మండల కాంగ్రెస్ పార్టీ శంకరపట్నం మండలం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ శంకరపట్నం మండలం

# రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

**-మంత్రిని కోరిన జుక్కల్ ఎమ్మెల్యే**

**కామారెడ్డి, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గ సమగ్ర రహదారుల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ని సచివాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో నియోజకవర్గంలో రూ. 63.41 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హెచ్ ఏ ఎం రోడ్ల పనుల శంకుస్థాపన ఏర్పాట్లతో పాటు పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. 63.41 కోట్లతో హెచ్ ఏ ఎంరోడ్లకు త్వరలోనే శంకుస్థాపన: జుక్కల్ నియోజకవర్గంలో హెచ్ ఏ ఎంఫేజ్-1 కింద మంజూరైన 54.31 కి.మీ రోడ్ల పటిష్టత పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని మంత్రితో చర్చించారు. అన్నసాగర్ - పిట్లం రోడ్డు (10.50 కి.మీ) 12.16 కోట్లు మద్దెలచెరువు - మెదక్ జిల్లా సరిహద్దు (పిట్లం మీదుగా) (19.40 కి.మీ) 21.49 కోట్లు బాన్సువాడ - బిచ్కుంద రోడ్డు (24.41 కి.మీ) 29.76 కోట్లు ఎన్ హెచ్-161 నుండి చెందేగాం రోడ్డు ఆర్అండ్‌బీకి బదిలీ: ఎన్ హెచ్-161 నుండి ఏక్లార, జి.మద్నూర్ మీదుగా చెందేగాం వరకు గల రోడ్డును పంచాయతీ రాజ్ నుండి త్వరలోనే రోడ్లు, భవనాల శాఖ పరిధిలోకి బదిలీ చేసి, సరికొత్త బీటీ



రోడ్డు నిర్మాణానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

## బ్యాంకులో చిక్కుకున్న రూ.50 లక్షల వేతనాలు

**-మేనేజర్తో సర్పంచులు కార్మికుల వాగ్వివాదాలు**



**కామారెడ్డి, సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలోని గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికు లు జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారు.జీతం కోసం చెమటోడ్చిన పంచాయతీ కార్మికుల కు చుక్కెదురైంది. ప్రభుత్వం జమ చేసిన వేతనాలు బ్యాంకులోనే పెండింగ్ పడ్డాయి. అక్షరాలా రూ.50 లక్షలకు పైగా మొత్తం నిలిచిపోవడంతో కార్మికులు లబోదిబోమంటున్నారు. గాంధారి మండలంలో 45 గ్రామ పంచాయతీలు ఉండగా, 38 పంచాయతీలకు చెందిన వంద మందికి పైగా కార్మికులకు కామారెడ్డిలోని కోటక్ మహీంద్రా బ్యాంకులో ఖాతాలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వచ్చే జీతాలు నేరుగా ఈ ఖాతాల్లోనే జమ అవుతాయి. అయితే గత 13 నెలలుగా జమ అవుతున్న జీతాలను బ్యాంకు అధికారులు విడుదల చేయడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో విసిగిపోయిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు గురువారం మూకుమ్మడిగా బ్యాంకుకు చేరుకుని మేనేజర్ను నిలదీశారు. కార్మికులు, సర్పంచుల కథనం ప్రకారంప్రత్యేక అధికారుల పాలనలో 8 నెలల జీతాలను ప్రభుత్వం జమ చేసింది. తాజాగా ఎన్నికైన సర్పంచుల హయాంలో టీఎస్-బీపాస్ తర్వాత మరో 5 నెలల జీతాలు కూడా జమ అయ్యాయి. అయితే ఖాతాల బదిలీ పేరుతో బ్యాంకు అధికారులు మెలిక పెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం రూ.50 నుంచి 60 లక్షల వరకు బకాయి ఉండగా, ఇప్పుడు మేనేజర్ మాత్రం టీఎస్-బీపాస్ తర్వాత వచ్చిన 5 నెలల జీతాలే ఇస్తామని, గత 8 నెలల సంగతి తమకు తెలియదని చెబుతున్నారని కార్మికులు వాపోతున్నారు. తాను రెండు నెలల క్రితమే బదిలీపై వచ్చానని, టెక్నికల్ ఇష్యూ వల్లే జాప్యం జరిగిందని మేనేజర్ బదులిచ్చారు. శుక్రవారం వరకు గడువు ఇవ్వాలని, సమస్యను పరిష్కరిస్త మనీ చెప్తున్నారని వారు వివరించారు.

## గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే లకు అనుమతి లేదు

**-సదాశివనగర్ సిఐ వీరయ్య**



**కామారెడ్డి ,సెప్టెంబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ సర్కిల్ పరిధిలోని సదాశివ నగర్ గాంధారి తాడ్వాయి మండల డీజే నిర్వాహకులకు. గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే అనుమతి లేదని ఎవరైనా డీజే నిర్వాహకులు పోలీస్ సూచనలు పాటించకుండా డీజే పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సదాశివ నగర్ సిఐ వీరయ్య సూచించారు ప్రతి ఒక్కరు డీజే నిర్వాహకులు సూచనలు వర్తిస్తాయని సదాశివ నగర్ సిఐ వీరయ్య తెలిపారు.

## కళావతినగర్‌లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 3:**



షాపూర్‌నగర్ పరిధిలోని 291వ డివిజన్ కళావతినగర్‌లో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించనున్న మల్టీపర్పస్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నిర్మాణ పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. కళావతినగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాలనీలో వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ హాల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పలకృష్ణ, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ సెక్రటరీ సంతోష్, గాదె వినోద్, కాలనీ సీనియర్ నాయకులు రజితారత్నం, రజాక్, కృష్ణ, బుచ్చయ్యపతి, అచ్చమ్మ, నరసమ్మ, సంపంగి వెంకటేష్, అరుణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా నేరెళ్ల శారద నియామకం



కరీంనగర్ సెప్టెంబర్ 3 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వం మూడు ముఖ్యమైన పదవుల్లోనూ ముగ్గురు బీసీ మహిళలకు పదవులు ఇవ్వడం ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది రాష్ట్ర మంత్రివర్గం నుంచి మంత్రి కొండ సురేఖను తక్షణమే తొలగించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు ఈ మేరకు ఇప్పటికే గవర్నర్కు సిఫారసు పంపారు అలాగే తెలంగాణ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ గా ఉన్న డాక్టర్ జి చిన్నారెడ్డి నియామకాన్ని కూడా రద్దు చేస్తూ ఆయన స్థానంలో గద్వాల విజయలక్ష్మిని నూతన వైస్ చైర్మన్ గా నియమించారు, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గా నేరెళ్ల శారదను నియ మించారు, అలాగే కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) చైర్మన్ గా మాజీ రాజ్యసభ సభ్యురాలు జి సుధారాణినీ నియమిస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 3.

కోటగిరి మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో కోటగిరి పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమతి లేని ఇసుక ట్రాక్టరు రావడంతో ఎలాంటి పత్రాలు లేనందున ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. కొడిచర్ల గ్రామం మంజీరా నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నందున భూగర్భ జలాలకు నష్టం కలిగిస్తున్నందున, ట్రాక్టరు యజమాని పై డ్రైవర్ పై ,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూన్నామని కోటగిరి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపట్టిన ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## మృతి చెందిన నాగేశ్వరరావు కుటుంబానికి బి ఆర్ఎస్ భరోసా

-తక్షణ సహాయం కింద పదివేల రూపాయలు అందజేత



వెంకటాపురం.( నూగురు ) సెప్టెంబర్ 3. తెలంగాణ పత్రిక :

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టు పార్టీ అమర్చిన మందు పాతరపేలి మృతి చెందిన మడకం.నాగేశ్వరరావు కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం నిమిత్తం పదివేల రూపాయలు అందించారు. గురువారం మృతదేహం స్వ గ్రామానికి చేరుకున్న విషయం తెలుసుకున్న వెంకటాపురం బి ఆర్ ఎస్ మండల పార్టీ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు.మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల అధ్యక్షులు బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు . ఈ ఘటన ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఫ్రీ జోను గా ప్రకటించిన ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా పలుమార్లు సంఘటనలు జరిగిన విషయం తెలిసిందే అని గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు అటవీ ఉత్పత్తుల కోసం నిరంతరం ప్రయాణించే ఆదివాసీలకు ఉత్పత్తుల కోసం వెళ్లలేని పరిస్థితి నెలకొంటుందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడుంబా శ్రీనివాసరావు. కొండపర్తి నాని. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 97 రద్దు చేయాలి 18వ రోజూ కొనసాగిన పాలిటెక్నిక్ ఉద్యోగుల నిరసన

- భోజన విరామ సమయంలో ఆందోళన

నంగునూరు, సెప్టెంబర్ 3(తెలంగాణ పత్రిక)

పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, జీఓ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్ధిపేట జిల్లా రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉద్యోగులు గురువారం 18వ రోజు భోజన విరామ నిరసన చేపట్టారు. రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు కళాశాల ఆవరణలో ఉద్యోగులు శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ నిరసనను వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పాలిటెక్నిక్ ఐక్య కార్యాచరణ రాష్ట్ర కమిటీ సహాధ్యక్షుడు బూరం



అభినవ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉన్న సాంకేతిక విద్యపై ఈ నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య ఉన్నత విద్యలో కీలకమైన అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. వ్యవస్థలో మార్పుల కారణంగా విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడితే వారి ఉన్నత విద్యా అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో విలీన నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. రాష్ట్ర స్థాయి ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు జీఓ 97ను ప్రభుత్వం రద్దు చేసే వరకు రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ లలో శాంతియుత నిరసన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించినట్లు బూరం అభినవ్ తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగులు, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో షహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజు, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, కమల్ అహ్మద్, సంతోష్, నవీన్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి, అనిత, లావణ్య, రవి, లింగం, శ్రీనివాస్ తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేట పంచాయతీలో వి.ఎచ్.ఎస్.ఎన్.సి సమావేశ నిర్వహణ

తెలంగాణ పత్రిక/దమ్మపేట(సెప్టెంబర్ 03)

దమ్మపేట గ్రామ పంచాయతి కార్యలయంలో గురువారం జరిగిన సమావేశంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు, గర్భిణులు మరియు బాలింతల సంరక్షణ కొరకు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రాథమిక విద్యను, పోషకాహార లోపాన్ని నివారించడానికి పిల్లలకు ప్రతిరోజూ బలవర్ధకమైన ఆహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, మహిళలకు అవసరమైన పౌష్టికాహారం గుడ్లు, పాలు, బాలామృతం పంపిణీ, మహిళల్లో రక్తహీనత తగ్గించే ఐరన్ టాబ్లెట్లు తదితర వాటి పంపిణిని క్షేత్ర స్థాయిలో వార్డు సభ్యులను పంపుతూ ప్రతీ అంగన్వాడి కేంద్రంను సందర్శిస్తూ చుట్టూ ప్రక్కల ప్రజల నుండి, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన పిర్యాదుల మేరకు కార్యదర్శి బండి అనంత్ కుమార్ ప్రతీ అంగన్వాడి టీచర్ ను పిల్లల హాజరు, స్టాక్ రిజిస్టర్, ఆరోగ్య రికార్డులు, ఇతర





తనిఖీల రికార్డు తాలుఖా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ అంగన్వాడి కేంద్రం సమయ పాలన పాటించాలి అని, ప్రైవేటు పాటశాలకు పంపుతున్న తల్లి తండ్రులకు అంగన్వాడి కేంద్రాల్లో చేరే విధంగా అవగాహన కల్గించాలి అని తెలియ జేశారు. ఏమైనా సహాయ సహకారాలు వసతుల విషయంలో కావాలంటే పంచాయతీ కార్యదర్శి అయిన నన్ను సంప్రదించాలి అని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. తదనంతరం ఆశా వర్కర్లు తల్లిపాల ప్రాముఖ్యత, ఓ.ఆర్.ఎస్, పరిసరాల పరిశుభ్రత, సి.పి.ఆర్, టిబి కేసులు, మందుల పంపిణి, ధనుర్వాతం, క్షయ, నిమోనియా, హెచ్.పి.వి, రేచీకటి రాకుండా వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన వ్యాక్సిన్లు ఏ సమయంలో పిల్లలకు ఇస్తున్నామో వివరించగా సర్పంచ్, కార్యదర్శి మాట్లాడుతూ డ్రై డే, ఫ్రై డే తదితర అవగాహన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులకు తెలియజేసి ప్రతీ వారం ఒకొక్క ప్రాంతం వస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, సూపర్వైజర్ ఎ.ఎన్.ఎం లు ఎస్.సుజాత, టి.సరిత, అంగన్వాడి టీచర్లు గోళ్ళ సీతారావమ్మ, పాశం శాంతి కుమారి, గాజుబోయిన పద్మ, కే. విజయ, మట్టా అలివేలు,హేమ సుందరి, ఎస్.కే తహేరబేగం,ఎం. మంగా దేవి, సి.ఎచ్ సుమతి, ఎస్.కే పర్వీన్, జి.విజయలక్ష్మి, ఎం.డి గౌసియా, ఆశా వర్కర్లు ఎం.సంధ్య, ఎం.సమ్మక్క కే .రమాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో రైతు మహాధర్నా



- రైతుల అవసరాలను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.... టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 3:(తెలంగాణ పత్రిక):

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటుచేసిన రైతు మహాధర్నాలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొని నీటి విడుదల లో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోలేకపోవడం వలన వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి అని అన్నారు. ఈరోజు రైతు ధర్నాలో పాల్గొన్నా ఆయన ముందుగా నార్కెట్పల్లి అద్దంకి హైవే నుంచి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని పూర్తిగా అవగాహన లేదని రైతుల అవసరాలను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని అన్ని మేజర్లను పూర్తిస్థాయిలో నీళ్లు ఇవ్వకుంటే సెప్టెంబర్ 14న కోదాడ హాలియా వరకు ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గతంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో పంట ఎండిపోవడం అనేది జరగలేదని తెలిపారు. దరిద్రపు కాంగ్రెస్ ప్రభుత్వం వలన రైతులు యూరియా కోసం క్యూ లైన్ లలో నిలబడ్డాల్సి వచ్చిందని చెప్పారు. యాప్ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు అని అన్నారు. రైతు భరోసా కౌలు రైతులకు చెల్లింపు లేవు వ్యవసాయ కూలీలకు 12000 అడ్రస్ లేదు అని చెప్పారు. రైతు బీమా రైతు భరోసా రైతు పథకాలను అమలు చేయలేకపోయినా పనికిరాని దరిద్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. రక్తపిశాచి లాంటి ముఖ్యమంత్రి పాలనలో వర్షాలు పడవని విమర్శించారు. కాంగ్రెస్ వలలో చిక్కుకొని రైతులు విలవిలలాడుతున్నారని పేర్కొన్నారు. శ్రీశైలం సాగర్లో నీళ్లు ఉన్నాయి కానీ నీళ్లు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ రైతులు పొలాలకు నీళ్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడమే తమ లక్ష్యమని వారికోసం ఈ మహాధర్న కార్యక్రమం నిర్వహిస్తున్నామని రైతులెక్కడ పచ్చగా ఉంటారో అక్కడ లక్ష్మీ ఉంటుందని తెలిపారు. సూర్యాపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మేజర్లు పూర్తిస్థాయిలో నీటి విడుదల చేసి చెరువులు నింపాలి ఎండిపోతున్న పంటలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, రవీందర్ నాయక్, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు

